



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 1 జూన్ 2025 పేజీలు 11


## డ్రైనేజీ లీకేజీ మరమ్మతు పనులను

# వెంటనే చేపట్టాలి

### కమిషనర్ ఆర్.వి.కర్ణన్





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):మలక్ పేట్ డ్రైనేజీ లీకేజీ మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం హైడ్రా కమీషనర్ రంగనాథ్ తో కలిసి ఆయన మలక్ పేట్ ఆర్.యు.బి వద్ద డ్రైనేజీ లీకేజిని పరిశీలించారు.గత రాత్రి నుండి లీకేజీ కావడంతో వరద నీరు నిలువ కుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అంతకు ముందు కమీషనర్ కూకట్ పల్లి జోనల్ కమీషనర్ తో కలిసి కుత్బుల్లాపూర్

మిగతా 2లో

## సమస్యలు పరిష్కరించాలని జలమండలి కార్యాలయం ఎదుట బీజేపీ నేతల ధర్నా



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బీజేపీ ఆధ్వర్యంలో శనివారం ఖైరతాబాద్ లోని జలమండలి కార్యాలయం వద్ద నీటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టన ధర్నాలో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, బీజేపీ కార్పొరేటర్లు పలువురు పాల్గొన్నారు. ఈ ధర్నాలో పాల్గొన్న మల్కా జిగిరి కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ... నగరంలో నీటి సరఫరా పెంచాలని, మురుగు నీటి శుద్ధికరణ, నూతన భూగర్భ పైప్ లైన్ నిర్మాణం, ఇంకుడు గుంతలు యుద్ధ ప్రాతి పాదికన చేపట్టాలని డిమాండ్ చేశామని తెలిపారు. దీనికి జలమండలి ఎండి అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తప్పకుండా ఆయా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో తమ ధర్నాను విరమించినట్లు కార్పొరేటర్ శ్రవణ్ చెప్పారు

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, బాలాజీ నగర్ డివిజన్ పరిధిలో సమస్యల పరిష్కారానికి కృాషి చేస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృాష్ణారావు పేర్కొన్నారు. శనివారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఖైత్లాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే మాధవరం కృాష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డిఈ శంకర్ తో కలిసి పర్యటించారు. శ్రీరామ్ నగర్ కాలనీ లోని కల్వర్ట్ ను పరిశీలించారు. వర్షకాల దృాష్ట్యా వర్షపు నీటితో సమస్య తలెత్తకుండా వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, ఖైత్లాపూర్ నాయకులు సంతోష్ కుమార్, యాదయ్య గౌడ్, నవీన్, రాజేష్ రాయ్, సాయి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు

# పటిష్టమైన చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు పటిష్టమైన చర్యలు చేపట్టనున్నట్లు హైదరా బాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం అమీర్పేట్ డి.కె.రోడ్డు లోగల అమీర్పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శిం చి, పాఠశాల పరిసరా లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పాఠశాలల పునః ప్రారం భం నాటికి పాఠశాలల్లో చేపట్టవ ల్సిన మరమ్మతు పనులను పూర్తి చేయాలన్నారు. బడిబాట కార్యక్రమానికి అత్యంత ప్రాధా న్యత ఇస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే సదుపాయాలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి,విద్యార్థులు అధిక శాతం పెరిగేలా ప్రత్యేక కృషి చేయాలని ఉపాధ్యాయులకు దిశా,నిర్దేశం చేశారు. మెరుగైన విద్యా బోధనే లక్ష్యంగా ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
ఆదివారం
1 జూన్ 2025

# ఉద్యోగ విరమణ ప్రయోజనాలను తక్షణమే విడుదల చేయాలి

## వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి లో పెండింగ్ లోఉన్న ఉద్యోగ విరమణ చేసిన వారి ప్రయోజనాలను తక్షణమే విడుదల చేయాలనీ జిహెచ్ఎంసి మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ డిమాండ్ చేసారు. ఈ మేరకు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట శనివారం ఐ.ఎన్.టి.యు.సి అనుబంధ మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ నేతృఎత్వంలో ఉద్యోగ విరమణ చేసి ప్రయోజనాలు పొందని జిహెచ్ఎంసి రిటైర్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ప్లకార్డులు పట్టుకుని ధర్నా నిర్వహించి, సమస్యల పరిష్కరానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆదిల్ షరీఫ్ మాట్లాడుతూ.. కార్పొరేషన్కు చాలా సంవత్సరాలుగా సేవలందిస్తున్నప్పటికీ ఉద్యోగుల పెన్షన్ మరియు ఇతర పదవీ విరమణ ప్రయోజనాలను సకాలంలో చెల్లించకపోవడం దారుణం అని వాపోయారు. అధికారుల జాప్యం వల్ల పదవీ విరమణ చేసిన ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వీరిలో చాలా మంది తాము కష్టపడి సంపాదించిన ప్రయోజనాలను పొందలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. జిహెచ్ఎంసి ఉద్యోగులకు పదోన్నతులు, వైద్యపరమైన కారణాల వల్ల బదిలీ, సుదూర ప్రాంతాలకు బదిలీ, హెల్త్ కార్డు, శానిటరీ జవాన్ల బదిలీ, శానిటరీ జవాన్లకు ఎఫ్.ఆర్.ఎస్ హాజరు వంటి ప్రధాన సమస్యలు తెలంగాణ ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేసారు. అనంతరం జిహెచ్ఎంసి కమీషనర్ ను కలసి వినతిపత్రం అందజేసి ఉద్యోగ విరమణ ప్రయోజనాలను తక్షణమే చెల్లించడంతోపాటు , ఉద్యోగులు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని ఆదిల్ షరీఫ్ విజ్ఞప్తి చేసారు. ఈ ధర్నాలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏవిఎస్. గాంధీ, అదనపు ప్రధాన కార్యదర్శి కె. శివ కుమార్, మహిళా కమిటీ ఛైర్పర్సన్ ఎల్. మెర్సీ, జోనల్ అధ్యక్షులు వై. యాదగిరి, కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధూమపానం వల్ల ప్రతి సంవత్సరం లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు

**● మియాపూర్ ఏసిపి సి.హెచ్. వై శ్రీనివాస కుమార్ ● ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం**

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ధూమపానం వల్ల ప్రతి సంవత్సరం లక్షలాది మంది ప్రాణాలను కోల్పోతున్నారని మియాపూర్ ఏసిపి సి.హెచ్. వై శ్రీనివాస కుమార్ పేర్కొన్నారు.శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వినర్ తాడిబోయిన రామ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మియాపూర్ ఏసిపి సి.హెచ్. వై శ్రీనివాస కుమార్ పాల్గొని గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భాన్ని ఆయన మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ 1982 నుండి ఒక నినాదంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని, దీని యొక్క ముఖ్య ఉద్దేశం పొగాకు ఉత్పత్తులు ( సిగరెట్ , బీడీ,చుట్ట, తంబాకు, గుట్కా మొదలైనవి ) తాగటం , తినటం పీల్చడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేసి ప్రజలలో అవగాహన పెంచి,పొగాకును , పొగాకు ఉత్పత్తులను ,పూర్తిగా మాన్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ధూమపానం వల్ల ప్రతి సంవత్సరం లక్షలాది మంది ప్రాణాలను కోల్పోతున్నారని, దీనితో ప్రాణ నష్టంతో పాటు ఆర్థిక నష్టం జరుగుతుందని అన్నారు. భారత దేశంలో అధిక మరణాలకు పొగాకు వినియోగమే ప్రధాన కారణమని ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి గణాంకాలు తెలుపుతున్నాయని అన్నారు.మీరు తినే ఆహారం, జీవనశైలి కూడా మీ ధూమపాన అలవాట్లు, ఆరోగ్య విషయంలో కీలక పాత్ర పోషిస్తుంది. యోగా, మెడిటేషన్, మార్నింగ్ వాక్ వంటివి



అలవాటు చేసుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరు నడక, వ్యాయామం, ధ్యానం, 40 నిమిషాల పాటు చేయాలని సాధ్యమైనంత మేర తాజా ఆకు కూరలు , పండ్లు , పాలు, పాల ఉత్పత్తులను , గుడ్లు , చేపలు, డ్రైఫ్రూట్స్ తీసుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మారబోయిన సదానంద యాదవ్ మరియు సభ్యులు జనార్దన్, పాలం శ్రీను, అమ్మయ్య చౌదరి, శివరామకృాఎష్ణ. వాణిసాంబశివ రావు,ప్రేమసింగ్, జిల్ మల్లేష్ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి ద్వారా కార్పొరేట్‌కు ధీటుగా వైద్యసేవలు : శంభీపూర్ క్రిష్ణ




దుండిగల్ మేజర్ న్యూస్ : ఎవరైనా పేదవారు అనివార్య పరిస్థితులలో ప్రవేట్ ఆసుపత్రులలో చేరి ఆర్థిక ఇబ్బందులకు గురైతే వారికోసం ప్రభుత్వ ఆసుపత్రిలోనే కార్పొరేట్ కు ధీటుగా వైద్యసేవలు అందిస్తున్నారని, ఈ సేవలను పేదవారు సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.4,55,500 మంజూరు చేయించారు. అంజూరైన ఆర్థిక సహాయాన్ని శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ లబ్ధిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృాఎష్ణ, డైరెక్టర్ అర్కల జీతయ్య, మునిసిపల్ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శమీర్పేట్ రంగయ్య, నాయకులు ఆకుల బాబు, తిరుమలేష్, అర్కల సురేష్, ప్రవీణ్ నాయక్, నరసింహ రెడ్డి, మహేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సైంటిస్ట్ డాక్టర్ సత్యనారాయణ రావు పదవీ విరమణ

సనత్ నగర్,మేజర్ న్యూస్: తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి చీఫ్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ డాక్టర్ ఎం.సత్యనారాయణ రావు పదవీ విరమణ పొందారు.అందుకు సంబంధించిన వీడ్కోలు కార్యక్రమాన్ని సనత్ నగర్ లోని మండలి ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలి సభ్య కార్యదర్శి జి.రవి జ్ఞాపికను అందించి సత్యనారాయణను శాలువాతో సత్కరించారు.ఆయన విశ్రాంత జీవితం సంతోషంగా,ఆరోగ్యంగా గడవాలని ఆకాంక్షించారు .సంస్థకు అందించిన సేవలకు గానూ ధన్యవాదాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి చీఫ్ ఇంజనీర్ బి.రఘు,అధికారులు,సిబ్బంది తదితరులున్నారు.




# డ్రైనేజీ లీకేజీ మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలి

**మొదటి పేజి తరువాయి :**సర్కిల్ లో పలు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ ఫాక్స్ నగర్ చెరువును పరిశీలించారు. జాతీయ రహదారి 44 నుండి చింతల్ వరకు చేపట్టే రోడ్డు వెడల్పు ప్లాన్ ను పరిశీలించారు. పైప్ లైన్ రోడ్డులో స్టీల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఫాక్స్ సాగర్ చెరువు నుండి కెమికల్ నాలా వరకు చేపట్టిన మురుగు నీరు మళ్లింపు, పైప్ లైన్ పొడిగింపు పనులను పరిశీలన చేశారు. డ్రైనేజ్ డైవర్షన్ పొడిగింపు పైప్ లైన్ పనులు, రోడ్డు వెడల్పు పనులను చేపట్టేందుకు కావలిసిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.కమీషనర్ వెంట జోనల్ కమీషనర్ అపూర్వ్ చౌహాన్, ఎస్.ఎన్.డి.పి సిఈ కోటేశ్వర రావు, జోనల్ ఎస్ఈ చిన్నా రెడ్డి, లేక్స్ ఈఈ నారాయణ, డి సి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**మొదటి పేజి తరువాయి :**ప్రాధాన్యత కల్పిస్తుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యా భోధన అందించాలన్నారు. పాఠశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని సందర్శించి,కేంద్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచిస్తూ దివ్యాంగ పిల్లలకు వాష్ రూమ్స్ మరమ్మతులు చేపట్టి అందుబాటులో తేవాలన్నారు. పాఠశాలలోని మరుగుదొడ్ల మరమ్మతులు చేపట్టుటకు ప్రతిపాదనలు పంపాలని,ప్రైమరీ స్కూల్ భవనంపైభాగాన చెత్త చెదారాన్ని తొలగించాలని,ఇంకుడు గుంటను చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈ.ఓ. ఆశీర్వాదం,అమీర్‌పేట్ మండల తహసిల్దార్,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్, డా. శాంతా రాథోడ్,హెచ్.ఎం.లు సుధారాణి,అనిలా, మదర్స్ కమిటీ చైర్మన్ రోజారెడ్డి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్యగౌడ్‌కు సిపిఐ నేత వివిఎస్ బోస్ పరామర్శ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై, వైద్యుల సలహా మేరకు ఇంటి వద్ద రెస్ట్ తీసుకుంటున్న సీపీఐ మల్కాజిగిరి మండల కార్యదర్శి టి. యాదయ్య గౌడ్ ను శనివారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిఎస్ బోస్ పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు. త్వరగా కోలుకుని పరిపూర్ణ ఆరోగ్యంతో మరింత ఉత్సాహంగా ప్రజా సేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. బాధితుడుని పరామర్శించిన వారిలో సీపీఐ మల్కాజిగిరి మండల సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు ఎస్.కె.అజీజ్, ఆర్.వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి : శంభీపూర్ క్రిష్ణ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తున్నామని, ప్రజల తన దృాఎష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృాఎష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తామన్నారు.

# తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ 11వ జాతీయ సమ్మిట్

## ● హాజరైన తెలంగాణ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా, కలెక్టర్ దివ్య దేవరాజన్,

## ● ఫ్రంట్ లైన్ వారియర్స్ ఆర్టీసీ, వాటర్ బోర్డ్, ● ట్రాఫిక్ పోలీసులకు అవార్డుల ప్రదానోత్సవం...



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన, 11వ జాతీయ సమ్మిట్ 2025 శుక్రవారం హైదరాబాద్లో అడ్రస్ కన్వెన్షన్లో విజయవంతంగా జరిగింది. ఈ సమ్మిట్లో ఫెసిలిటీ మేనేజ్మెంట్ రంగంలో సుస్థిరత, ఆవిష్కరణలు, భవిష్యత్ టెక్నాలజీలపై లోతైన చర్చలు జరిగాయి. 800 కంపెనీలు పాల్గొన్న ఈ సమ్మిట్ భారతదేశంలోని ఐటి/ఐటి ఈ ఎస్ రంగంలో ముఖ్యమైన సమావేశంగా నిలిచింది. అధ్యక్షుడు సత్యనారాయణ మాథలా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మిట్.. ఫెసిలిటీ మేనేజ్మెంట్ రంగం భవిష్యత్తులో ఏఐ, సస్టైన బిలిటీ ద్వారా ఎలా మారబోతుంది అనే అంశంపై లోతైన ఇన్పుట్లను అందించింది. ఈ సందర్భంగా, లీడరిషిప్ టీమ్తో మౌలిక సదుపాయాలపై సలహా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సమ్మిట్లో ముఖ్య అతిధులుగా ఐటి/ఐటి ఈ ఎస్ తెలంగాణ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా తో పాటు ఆదిలాబాద్ కలెక్టర్ దివ్య దేవరాజన్, ఎల్ అండ్ టి మెట్రో రైలు చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ మురళీ వరదరాజన్, కిమ్స్ సన్షైన్ డైరెక్టర్ డాక్టర్ ఆదర్శ్, శ్రీకాంత్ సిన్హా, తెలంగాణ టాస్క్ సీఈఓ,వినయ్ అగర్వాల్, వి పి, టెక్ మహీంద్రా, అంజద్ ఖాన్ పఠాన్, వి పి అండ్ సెంటర్ హెడ్, బోష్ గ్లోబల్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీస్ ,అమోల్ గుప్త –టిటిఈసి డిజిటల్ కంట్రీ హెడ్ తో పాటు అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. కాగా, ఈ సమ్మిట్లో ఫ్రంట్ లైన్ వారియర్లుగా ఉన్న తెలంగాణ ఆర్టీసీ, వాటర్ బోర్డ్,ట్రాఫిక్ పోలీసులకు అవార్డుల ప్రాధానోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సస్టైనబుల్ ఫెసిలిటీస్ ఫర్ ఫ్యూచర్: ఏఐ, గ్రీన్ ఇనిషియేటివ్స్ థీమ్తో నిర్వహించిన ఈ సమ్మిట్లో స్థిరమైన పద్ధతులు, కృుఎత్రిమ మేధస్సు), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి టెక్నాలజీలను ఫెసిలిటీ మేనేజ్మెంట్లో ఎలా సమగ్రపరచవచ్చనే దానిపై చర్చించారు. ఈ సమ్మిట్లో 800 మందికి పైగా ఫెసిలిటీ మేనేజ్మెంట్ నిపుణులు, ఐటీ, ఐటీ ఈఎస్ రంగ నాయకులు, సిఈఓ లు, సిఎక్సఓ లు, ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రముఖ అధికారులు కూడా హాజరయ్యారు. సమ్మిట్లో రౌండ్ టేబుల్ చర్చలు, ఇంటరాక్టివ్ వరా ఖ్య, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఇందులో ఫెసిలిటీ మేనేజ్మెంట్ రంగంలోని తాజా ఉత్పత్తులు, సాఫ్ట్వేర్లను ప్రదర్శించారు. ఈ సమ్మిట్లో పలు రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన సంస్థలకు అవార్డులు అందజేశారు. హైదరాబాద్లోని పలు ఐటి పార్కు, కమ్యూనిటీలకు ఉత్తమ సస్టైనబుల్ పద్ధతుల కోసం గ్రీన్ అవార్డులు ప్రదానం చేశారు. సామాజిక బాధ్యత, సమాజ సేవలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ బ్యూ ఎందాలకు టిఎఫ్ఎంసి సోషల్ ఎక్సలెన్స్ అవార్డులు అందజేశారు. ప్రముఖ అవార్డు గ్రహీతలలో ఎల్ అండ్ టి మెట్రో రైల్కు బెస్ట్ గ్రీనింగ్ ది ఫ్యూచర్ అవార్డు అందుకున్నారు. అలాగే వివిధ రంగాలకు చెందిన పలు సంస్థలకు మొత్తం 42 అవార్డులు అందించారు. ఈ సందర్భంగా, హైదరాబాద్లోని ఐటి పార్కు, కమ్యూనిటీలలో సస్టైనబుల్ పద్ధతుల అమలుపై చర్చలు జరిగాయి. గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్లు, ఎనర్జీ ఎఫిషియెన్సీ, వేస్ట్ మేనేజ్మెంట్ వంటి అంశాలు కూడా హైలైట్ చేశారు. ఫెసిలిటీ మేనేజ్మెంట్లో ఏఐ ఆధారిత సాఫ్ట్వేర్లు, స్మార్ట్ బిల్డింగ్ సిస్టమ్స్, డేటా–డ్రివెన్ డెసిషన్ మేకింగ్పై ప్యానెల్ చర్చలు నిర్వహించారు. హైబ్రిడ్ వర్క్ మోడల్స్, ఉద్యోగుల భద్రత, వర్క్ప్లేస్ ఎర్గనామిక్స్పై వరా ఖ్య జరిగాయి.

## బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో రెండు రోజుల పాటూ గైనకాలజికల్ ఆంకాలజీ లైవ్ వర్క్‌షాపు నిర్వహణ

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ 25 సంవత్సరములు పూర్తి చేసుకొని రజతోత్సవాలను నిర్వహించుకొంటున్న సందర్భంగా గైనకాలజికల్ అంకాలజీ లైవ్ ఆపరేటివ్ వర్క్ షావు నిర్వహించారు. నేటి ఉదయం జరిగిన ప్రత్యేక ప్రారంభోత్సవ కార్యక్రమంలో రెండు రోజుల పాటూ నిర్వహించబడే ఈ వర్క్ షావు ను ట్రస్టు బోర్డు సభ్యులు నారా బ్రాహ్మణి సాంప్రదాయ జ్యోతి ప్రజ్వళన చేయడం ద్వారా ప్రారంభించారు. మెడికల్ డైరెక్టర్డా టియస్ రావు మాట్లాడుతూ వైద్యులు తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా రోగులకు మంచి చికిత్స అందించగలుగుతారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వైద్యులు కొత్త మెళుకవులు తెలుసుకోవడమే కాకుండా వైద్య విధానాలలో అందుబాటులోనికి వచ్చిన ఆదునిక చికిత్సా పద్దతులను అర్థం చేసుకోవడానికి, నేర్చుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ముఖ్యంగా యువ వైద్యులకు ఇది మంచి అవకాశమని ఎంతో అనుభవం గడించిన వైద్యుల ద్వారా అవగాహన పెంచుకోవడానికి వీలవుతుందని చెప్పారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన నారా బ్రాహ్మణి మాట్లాడుతూ హాస్పిటల్ బోర్డులో ఉన్న ఏకైక మహిళగా క్యాన్సర్ తో భాదపడే ఇతర మహిళల సమస్యలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా మహిళలలో ఏర్పడే గైనకాలజికల్ క్యాన్సర్ మహమ్మారిగా మారి లక్షలాది కొత్త కేసులు నమోదు అవుతున్నాయని అందు చేత ఈ క్యాన్సర్లపై ఇలాంటి వర్క్ షావు నిర్వహించడం సంతోషదాయకమని చెప్పారు. ఇంకా భారత దేశంలో మహిళలకు వచ్చే పలు క్యాన్సర్లపై చర్చించడానికి మహిళలు మాట్లాడడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తనకు వైద్యవిద్యపై ఎంతో ఆసక్తి ఉండేదని అయితే తాను




వైద్యురాలు కాలేకపోయినా హాస్పిటల్ ద్వారా ఆ కోరిక తీరుతోందని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మహిళల ఆరోగ్య సమస్యలకు సంబంధించి మరిన్ని సమస్యలతో భాదపడుతున్నారని అన్నారు. వీరికి సరైన అవగాహన లేక ఎన్నో సమస్యలను దూరం చేసుకోలేక పోతున్నారని అందు చేత మహిళలలో మరింత అవగాహన కలిపించడానికి కృుషి చేస్తామని చెప్పారు. రెండు రోజుల పాటూ నిర్వహించబడే ఈ వర్క్ షావులో గైనకాలజికల్ ఆంకాలజీ కు సంబంధించిన శస్త్ర చికిత్సలను డా. ఆర్ రాజగోపాలన్ నేతృుత్వంలో సర్జికల్ ఆంకాలజిస్టులు డా. సుజిత్ పట్నాయక్, రాహుల్ సూరపనేని, డా సృుజన్ సందేశ్ శుక్లా, డా. జేబా ఉసేఫి బృుందం వారు చేస్తున్న శస్త్ర చికిత్లను నేరుగా ఆపరేషన్ థియేటర్ నుండి లైవ్ గా చూపించి దానిని వివరించడం, దానిపై చర్చించడం జరిగింది. ఆపరేషన్ పద్దతులపై కార్యక్రమానికి హాజరైన వారి పలు సందేహాలను నివృుత్తి చేయడం జరిగింది.

# బాడీ క్రాఫ్ట్ క్లీనిక్, సెలూన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ





గచ్చిబౌలి ,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన బాడీ క్రాఫ్ట్ క్లీనిక్ ,సెలూన్ ను ప్రముఖ సినీ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ , కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్ఎల్ఏ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ బ్యూటీ అండ్ వెల్ నెస్ సేవలు అందించేందుకు హైదరాబాద్ లో రెండవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ,బ్యూటీ అండ్ వెల్ నెస్ రంగంలో ఉన్న విస్తృుత ఉపాధి అవకాశాలను ఉమెన్ ఎంటర్ ప్రైనర్స్ అందివుచ్చుకోవాలని ఎమ్ఎల్ఏ గాంధీ తెలియచేసారు. తమ మొదటి బ్రాంచ్ బెంగలూరులో ఏర్పాటు చేశామని... రెండవది హైదరాబాద్ లో ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, ఓ వెంకటేష్, తిరుపతి, నరేందర్ బల్లా, వరలక్ష్మీ, భవాని ,హరి కృుష్ణ ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.చందానగర్ లో ఫన్ కిడ్స్ ప్రి స్కూల్ ప్రారంభం చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ ఎనక్లేవ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫన్ కిడ్స్ ప్రి స్కూల్ ను కార్పొరేటర్ తి మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, ఓ వెంకటేష్, తిరుపతి, నరేందర్ బల్లా, వరలక్ష్మీ, భవానీ ,హరి కృుష్ణ ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో దోపిడీకి దుండగుల యత్నం

## యువకులు ఎదురు తిరగడంతో ఒకరి హత్య .....అక్కడికక్కడే ఒక యువకుడు మృుతి.. మరొకరికి తీవ్ర గాయాలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత అర్ధరాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. యశోద ఆసుపత్రి ఎదురుగా ఉన్న రహదారిపై నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు దోపిడీకి పాల్పడి, ఇద్దరు యువకులపై కత్తులతో దాడి చేశారు. ఈ ఘటనలో ఒక యువకుడు అక్కడికక్కడే మృుతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.వివరాల్లోకి వెళితే.. అర్ధరాత్రి సమయంలో ఇద్దరు యువకులు ఆ దారిలో వెళ్తుండగా నలుగురు దుండగులు వారిని అడ్డగించారు. బంగారం, డబ్బులు ఇవ్వాలని బెదిరించారు. వారు ప్రతిఘటించడంతో ఆగ్రహానికి గురైన దుండగులు వెంట తెచ్చుకున్న కత్తులతో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఖాజాగూడ కు చెందిన జయంత్ గౌడ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో యువకుడికి కూడా తీవ్ర గాయాలు కావడంతో, అతన్ని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ దారుణ ఘటనపై సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృుతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## శ్రీ రామ్ చిట్స్ వారిచే పిల్లలకు సమ్మర్ క్యాంప్ పోటీలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃశ్రీ రామ్చిట్స్ దిల్సుఖ్నగర్ ప్రిమిసెస్ మార్పును పురస్కరించుకొని డివిజనల్ మేనేజర్ కృష్ణారెడ్డి, బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ ఆద్వర్యంలో పిల్లలకు సమ్మర్ క్యాంప్ పోటీలు నిర్వహించారు. పోటీలలో భాగంగా డ్రాయింగ్, చెస్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జె. భాస్కర్, డిజిఎమ్ ఎస్. మురళి, సీనియర్ డిఎమ్ సతీష్, పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. పోటీలలో పాల్గొన్న వారందరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. శ్రీ రామ్ గ్రూప్‌ను దిల్సుఖ్నగర్, దేశంలోనే 53 సంవత్సరాలుగా ఆదరిస్తున్నందుకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ప్రజల సమస్యలను పరిష్కరించండి

## కాలనీలకు కావాల్సిన మౌళిక సదుపాయలను కల్పించండి

## జిహెచ్ఎమ్‌సి ప్రదాన కార్యాలయం ముందు నిరసన కార్యక్రమంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరధిలోని పలు కాలనీలలో ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన డ్రైనేజీ పైప్ లైన్లు పాడైపోయిన జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నా రని వెంటనే డ్రైనేజీ మరమ్మతులు చర్యలు చేపట్టాలని, డివిజన్ పరిధలోని బృ ందా వన్మె డోస్, శ్రీ శ్రీనివాసకాలనీ, సౌభాగ్యనగర్, జక్కిడి కాలనీ, మహాలక్ష్మినగర్, పాపిరెడ్డి కాలనీ, భవాని ఎన్క్లైవ్, జక్కిడి రామస్వా కాలనీ, గాయత్రినగర్, శ్రీ గాయత్రినగర్, విజయశ్రీకాలనీలలో నూతన డ్రైనేజీ పైప్ లైన్ నిర్మించాలని శనివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, ఎంపి ఈటెల రాజేందర్తో పాటు ఎలువురు కార్పోరేటర్లు, బిజెపి నాయకులతో కలిసి జిహెచ్ఎమ్సి జలమండలి ఎండి ప్రధాన కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జలమండలి ఎండికి వినతి పత్రం అందజేశారు.

# బిసి సబ్ ప్లాన్‌ను అమలు చేయాలి

● 42 శాతం బిసి రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి ● ప్రైవేట్ రంగంలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి ● రాజీవ్ యువ వికాసంలో బిసిలకు 56 శాతం అవకాశం కల్పించాలి

● బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం బిసి సబ్ ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని, బిసిలకు 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన సమితి జెఎసి, బిసి కుల సంఘాల నాయకులు రిలే నిరహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం బిసి రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. చదువుకున్న బిసి విద్యార్థులకు ఆర్టికల్ 15 సబ్ క్లాస్ 5 ఆధారంగా ప్రైవేట్ రంగంలో బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలో బిసి భవన్ ఏర్పాటు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో బిసిలకు 56 శాతం అవకాశం కల్పించాలన్నారు. బిసి విద్యార్థులు విదేశాల్లో చదువుకునే ఓవర్సీస్ స్కాలర్ షిప్ ను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పూలే ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పచ్చిపాల సుబ్బయ్య, బిసి జన చైతన్య వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు చింతకుంట శ్రీనివాస్‌యాదవ్, బిసి నాయకులు నారామోణి నరేష్ యాదవ్, గంగనమోని కిరణ్, దాసర్ల వెంకటస్వామి, సత్యశీల సాగర్, సంజీవ్‌గౌడ్, శ్రీనివాససాగర్, ఈర్ల చంద్రమౌళి, రాజేందర్‌గౌడ్, అరవింద్‌చారి, భాస్కర్, బిసి కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలోని సమస్యలకు పరిష్కారం : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో వీధి దీపాలు (స్ట్రీట్ లైట్స్) సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు. మియాపూర్ విజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో నూతన వీధి దీపాలు (స్ట్రీట్ లైట్స్) ను అమరుస్తున్న పనితీరును ఎలక్ట్రికల్ విభాగం అధికారులు,స్థానిక నాయకులు,కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలలో విడతల వారీగా నూతన విధి దీపాలను (స్ట్రీట్ లైట్స్) ను ఏర్పాటు చేస్తామని,కాలనీల వారీగా నూతన వీధి దీపాలు అమర్చడం జరుగుతుందని, ప్రతి కాలనీలలో పనిచేయని విధి దీపాలను పునరుద్ధరిస్తూ విధి దీపాలను అమర్చే పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు, డివిజన్ పరిధిలోని ఏదైన కాలనీలలో విధి దీపాల సమస్య ఉన్నట్లు అయితే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామన్నారు, ముఖ్యంగా తాను మియాపూర్ డివిజన్ ప్రజలకు ఎళ్లవేళల అందుబాటులో ఉంటున్నానని, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని,



ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ను అన్ని రంగాల్లో అభివృద్ధిచేస్తామని ఈ సంధర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఎలక్ట్రికల్ విభాగం డి ఈ లక్ష్మిప్రియ , స్ట్రీట్ లైట్స్ సూపర్ వైజర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు లక్ష్మణ్, జితేందర్, కుమార్,మహమ్మద్ ఖాజా, రాజు, లక్ష్మణ్, ఖాజా, కల్పన, షఫీ,పలువురు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్‌ని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

### కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుది శ్వాస వరకు శ్రమించిన మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ రాష్ట్ర జాతిపితగా ప్రకటించాలని కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్బుల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు రాపోలు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి జగదీష్, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జసత్యం పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మొదటి మెట్టు కొండ లక్ష్మణ్ బాపూజీ జలదృశ్యంలో ప్రారంభమైందని అన్నారు. ఐదు పర్యాయాలు శాసన సభ్యునిగా డిప్యూటీ స్పీకర్ గా మంత్రిగా విశేష సేవలు అందించిన లక్ష్మణ్ బాపూజీ యావత్ తెలంగాణ సమాజానికి ఆదర్శప్రాయుడని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం తృణప్రాయంగా వదిలేసిన లక్ష్మణ్ బాపూజీ 90 ఏళ్ల వయసులో దేశ రాజధానిలో రాష్ట్ర సాధనకై నిరసన తెలిపారని చెప్పారు. అలాంటి మహోన్నత వ్యక్తి ని తెలంగాణ జాతిపితగా ప్రకటించడం సముచితమని అన్నారు. బాపూజీ త్యాగాలను గుర్తు



చేసుకునేందుకు రాష్ట్ర ఏర్పాటు రోజైన జూన్ 2 న రాష్ట్ర సంఘ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగరంలోని జలదృశ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తడక యాదగిరి, రఘురాం నేత, చంద్రమోహన్, వేముల రాము, రాజు, చందర్ నేత, నిమ్మల వీరన్న జగదీష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్ష సీఎం సహాయనిధి : బిఆర్ఎస్ పార్టీ నాయకులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బి నగర్ ప్రాంతానికి చెందిన పలువురికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పలువురికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. ముఖ్యమంత్రి సహాయమేది నుండి మంజూరు అయినా ఆర్థిక సహాయాన్ని శనివారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎల్వోసీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నామని ఇంటి తలువు తట్టిన ప్రతీ ఒక్కరిని నేనున్నానంటూ అభయాన్నిస్తూ ఆదుకునే నాయకుడు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెపి.వెంకటేష్ గౌడ్, ప్రభాకర్ గుప్తా, బస్వరాజు, రాచకొండ మురళి, రత్నం, శ్రీశైలం యాదవ్ విశ్వనాథ్ గుప్తా, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ నేస్తం.. ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మనలో చాలా మందికి సామాజిక సేవ చేయాలనే తపన ఉంటుంది. కానీ వివిద కారణాల రీత్యా, నగరాలలో ఉండే యాంత్రిక జీవన ప్రభావం వల్ల ఏమీ చేయలేక పోయామని బాధ పడుతుంటారు. మరి కొందరిలో అది కార్యరూపం దాలుస్తుంది. ఆర్థిక సంబంధాలతో ముడిపడిన మనిషిగా కాకుండా మానవతా దృక్పథం కలిగిన వ్యక్తిగా సమాజ సేవే లక్షంగా తన సత్తాను చాటుతూ ఆత్మీయ నేస్తంతో ముందుకు సాగుతున్నారు ఏ డబ్ల్యు డబ్ల్యు ఏ వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి. శనివారం ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం వారు నిజాంపేటలోని హైటెన్షన్ రోడ్లోని ఆశ్రేయ అనాథాశ్రమం వృద్ధాశ్రమంలో వృద్ధులకు, పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏ డబ్ల్యు డబ్ల్యు ఏ వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి మాట్లాడుతూ వారితో సమయం గడపడం చాలా సంతోషంగా ఉందని, సమయం దొరికినప్పుడల్లా తన బృందంతో ఇక్కడికి వస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చలసాని భారతి, జనరల్ సెక్రటరీ గూడూరు శ్రీలత, జాయింట్ సెక్రటరీ పద్మకాంతి, ఈసీ సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రిజం పబ్‌లో హీరోయిన్ కల్పిక గణేష్‌పై దాడి



రాయదుర్గం,మేజర్ న్యూస్ : గచ్చిబౌలిలోని ప్రిజం పబ్లో తనపై దాడి చేశారంటూ ఆరోపిస్తూ హీరోయిన్ కల్పిక గణేష్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. విప్రో సర్కిల్ వద్ద ఉన్న ప్రిజం పబ్లో హీరోయిన్ కల్పిక బర్త్ డే సెలబ్రేషన్స్ చేసుకునేందుకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బర్త్డే కేక్ విషయంలో హీరోయిన్ కల్పిక, పబ్ నిర్వాహకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పబ్ నిర్వాహకులు తనపై దాడి చేశారని.. పబ్ సిబ్బంది కూడా తనతో దురుసుగా ప్రవర్తించారని కల్పిక పోలీసులకు ఫిర్యాదు చేంది. దీంతో ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్

### రసమయి డా.ఎంకే రాము



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః మంజీరా అకాడమీ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ డైరెక్టర్ రే ణుకాప్రభాకర్ శిష్యబృందం డా.ఎంకే రాము రాసిన నందమూరి నవోదయం–పాటకు చేసిన 'సంగీత నృత్యోత్సవం' సమ్మోహనంగా సాగింది. తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్ అని రసమయి సంస్థ అధినేత ఎంకే రాము అన్నారు. నందమూరి 103వ జయంతిని రవీంద్రభారతిలో రసమయి సంస్థనిర్వహించింది. తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్ అని డా.ఎంకే రాము పేర్కొన్నారు. పీవీ, వాజ్‌పేయి–ఇద్దరు ప్రధానులతో కార్యక్రమాలను నిర్వహించిన సంస్థ రసమయి సంస్థ అని ఎంకే రాము పేర్కొన్నారు. తెలుగు ఒన్ డాట్ కామ్ వెబ్‌సైట్ స్థాపకులు కంఠంనేని రవిశంకర్‌కు ఎన్టీఆర్ పురస్కారాన్ని ఈ సందర్భంగా ప్రదానం చేసారు. పీఎస్ రామ్మోహనరావు(తమిళనాడు పూర్వ గవర్నర్), పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, జస్టిస్ బి.చంద్రకుమార్, డా.సముద్రాల వేణుగోపాలాచారి, ,ఎం.నరసింహప్ప, –అతిథులుగా హాజరయ్యారు. ఎంకే ఆర్ ఆశాలత వ్యాఖ్యానం అందించారు.

# టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలివెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు









శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : హైదరాబాదులోని జలవిహార్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబురాల కార్యక్రమానికి శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో పోస్టర్ ను విడుదల చేసి అనంతరం వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్ మాట్లాడుతూ 2001లో ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ కోసం కొట్లాడి రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పలువురు జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేశారని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ దమనకాండపై తమ కళాలతో ఎండగట్టారని తెలిపారు. జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపిన పాలకులపై తిరుగుబాటు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబురాలు జరువుకోవడం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు తెలంగాణ కోసం పోరాడుతున్న టీజేఎఫ్ ప్రస్థానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సలహాదారు వులి అమృాఎత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, టెంజు సలహాదారు జి.రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వుట్ల వినయ్ కుమార్ గౌడ్, టెంజు శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి కె.కిషోర్, శేరిలింగ్గంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగి జీకే సంపత్ కుమార్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సింగరేణి కార్మికులను పీడిస్తున్న ఉద్యోగి జీకే సంపత్ కుమార్ ను తక్షణమే అరెస్టు చేయాలని ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ విద్యార్థి యువజన సంఘం నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో సింగరేణి ప్రాంత ఎస్సి, ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగులతో కలిసి సామూహిక నిరాహార దీక్షలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శివశంకర్, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు జి రమేష్ లతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ మాట్లాడారు. సింగరేణి సీఎం డి బలరాం ను గిరిజనుడు అనే కారణంతో తీవ్ర వేదనలకు గురి చేస్తున్నాడని అన్నారు. ఈయనపై హైకోర్టులో తప్పుడు కేసుతో పాటు , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక కల్పిత, అవాస్తవ ఆరోపణలతో ఫిర్యాదు చేస్తూ తీవ్రం మానసిక క్షోభకు గురి చేస్తున్నాడని చెప్పారు. గతంలో ఉద్యోగి సంపత్ ను అవినీ తి ఆరోపణలతో సస్పెండ్ చేయగా ఇటీవల తిరిగి ఉద్యోగంలో చేరాడని అన్నారు. అప్పటినుంచి అమాయక ఉద్యోగులను బదిలీలు ,మెడికల్ అన్ ఫీట్ల ల పేరుతో



వారి నుండి కోట్లలో డబ్బును దండుకుంటున్నాడన్నారు. ఇతనిపై ఇటీవల అవినీతి నిరోధక శాఖ జరిపిన దాడుల్లో ఎకౌంట్లో దాదాపు రెండు కోట్లను గుర్తిం చార న్నారు. ఈ కేసులో చెంచల్ గుడా జైల్లో శిక్ష సైతం అనుభవించాడని వెల్లడిం చా రు. కావున సింగరేణి ఉద్యోగులను, ఉన్నతాధికారులను అకారణంగా వేధింపుల కు గురి చేస్తున్న ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ధర్నా




కేంద్ర,ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణను వెనక్కి తీసుకోవాలనే డిమాండ్‌తో తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ జేఏసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద ధర్నానిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఛైర్మెన్ ముస్తాఖ్ మాలిక్,అజీజ్‌పాషా(మాజీ ఎంపీ), మహ్మద్ ఉస్మాన్ ఖాన్, సోయల్ ఖాద్రి, అబ్దులా సోహెల్,రహీం ఉల్లాఖాన్ మ్యాజీ,ఎంఏ షఫీక్ ,షహబాజ్ ఖాన్ న్యాజీ,ఫరాజ్ అహ్మద్, రహమతుల్లా హుస్సేని.ప్రొ.సింహాద్రి,వి .హనుమంతరావు (మాజీ ఎంపీ), ఆమ్ ఆద్మీపార్టీ సుధాకర్‌రెడ్డి తదితరులు ధర్నాకు సంఘీభావం తెలిపారు.సీపీఐ,బీఆర్ఎస్ ,ఎంబీటీ,ఎస్ఐఓ,జేఏసీ -ప్రతినిధులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.పీఎం మోడీ చట్టవ్యతిరేకంగా ఈ బిల్లును తీసుకువచ్చాడని, ముస్లిం సమాజానికి ఈ బిల్లు తీవ్రమైన నష్టాన్ని తెస్తుందని, వక్తలు నిరసన వ్యక్తం చేసారు.ధర్నాలో ముస్లిం నేతలతో పాటు మహిళలు ,యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.ఎంబీటీ నేతలు అమ్జద్ ఉల్లా ఖాన్ (ఖాలిద్),అబ్దుల్ రహ్మాన్, మాజిద్ ఉల్లా ఖాన్(ఫర్‌హత్,ఎంబీటీ అధ్యక్షుడు)తరపున పార్టీ కార్యకర్తలు ధర్నా సందర్భంగా స్వచ్ఛంధ స్వచ్ఛంధ సేవలు అందించారు**–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# యోగాతో ఆయుష్షు పెరుగుతుంది




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో యోగ ఆసనాలతో అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాలి క్లినిక్( ఆయుర్వేద) కింగ్ కోఠి వారి ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలో యోగాసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ సంతోష్ బాబు, ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన , ఆయుర్వేద సీనియర్ వైద్యు లు డాక్టర్ శ్రీనివాస్ లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ప్రపంచవ్యాప్తంగా గత 11 ఏళ్లుగా జరువుకుంటున్నామని అన్నారు. యోగాతో ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ఆయుష్షుతోపాటు యవ్వనంగా ఉండేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ మాధవి, డాక్టర్ నికిత్, ఫార్మసిస్ట్ సంధ్య, స్వాతి ,నిరంజన్ రెడ్డి ,యోగ టీచర్లు నరేష్, చంద్రకళ ,భవాని, ఆశా వర్కర్లు, ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# కలోనియల్ ఇండియా పుస్తక ఆవిష్కరణ




హయత్ నగర్, మేజర్ న్యూస్: హైపర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సీనియర్ సైకాలజిస్ట్ ఇన్ వెంకటేశ్వర్లు రచించిన కలోనియల్ ఇండియా పుస్తకాన్ని శనివారం తెలంగాణ ఆదివాసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డాక్టర్ ఏ శరత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ అధ్యాపకులు వెంకటేశ్వర్లు చరిత్ర, విద్య, మానసిక ఆరోగ్య రంగాల్లో చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. శాంతి సేవాలాల్ సిద్ధాంతంతో ఆదివాసి ప్రాంతాల ప్రజలకు వినోదాత్మకంగా, సులభంగా అర్థమయ్యేలా తెలుగులో చిన్న పుస్తకాలు, మోనోగ్రాఫ్లు రాయాలని సూచించారు.

## హైదరాబాద్‌లో అడుగుపెట్టిన బాడీక్రాఫ్ట్ క్లినిక్, సెలూన్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా విశ్వసనీయతను సంపాదించిన బాడీక్రాఫ్ట్ క్లినిక్, సెలూన్ ఇప్పుడు హైదరాబాద్లో తన తొలి కేంద్రాన్ని ప్రారంభించింది. చందానగ ర్లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం అధునాతన సౌందర్య చికిత్సలు, బరువు తగ్గించే పద్ధతులు, సెలూన్ సేవలు, సంపూర్ణ ఆరోగ్యపరమైన థెరపీల సమ్మేళనంతో ప్రత్యేకతను పొందింది. ఈ సందర్భంగా సంస్థ కెపబిలిటీ డైరెక్టర్ స్వాతి గుప్తా మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సౌందర్య అవసరాలు భిన్నంగా ఉంటాయి. అందుకే మేము ప్రతి కస్టమర్కి వ్యక్తిగతీకృాఎత సేవలందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. హైదరాబాద్లో ఈ సేవలను అందించడానికి మేము ఎంతో ఆనందంగా ఉన్నాం అని పేర్కొన్నారు. బాడీక్రాఫ్ట్లో ప్రధాన ఆకర్షణగా ఉన్నది హోలిస్టిక్ వెయిట్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం. ఇందులో మైక్రోబైయోమ్, రక్త పరీక్షలతో ప్రారంభించి, న్యూట్రిషనిస్టులు, ఫిజియోథెరపిస్టులతో వ్యక్తిగత సంప్రదింపులు నిర్వహించి, కూల్ స్కల్ప్టింగ్, ఓఎన్డీఏ కూల్వేవ్స్, ఎన్ఎంఎస్, ఈఎంఎస్ వంటి ఆధునిక పద్ధతులతో శరీరంపై అధిక చెబ్బను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా లేజర్ హెయిర్ రిడక్షన్, కెమికల్ పీల్స్, హైడ్రా ఫేషియల్స్, ఐవీ వెల్నెస్ డ్రిప్స్, యాంటీ ఏజింగ్ సొల్యూషన్స్ (నోటాక్స్, ఫిల్లర్స్, స్కిన్ బూస్టర్స్) వంటి క్లినికల్ సేవలు అందుబాటులో ఉన్నాయి. అలాగే ప్రముఖ బ్రాండ్లు అయిన అమీను, కాస్మార్ ద్వారా ప్రొఫెషనల్ ఫేషియల్స్, కళ్ళకింద నలువు తగ్గించే కాస్మార్ సిగ్నేచర్ మినీ ఫేషియల్, బోటానికల్ ఎక్స్ట్రాక్ట్స్, కార్బాక్సీ థెరపీ పద్ధతుల ద్వారా అందిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తరుణ్ భాస్కర్ (సినిమా దర్శకుడు), ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజులా రఘునాథ్ రెడ్డి హాజరై, ఈ ప్రారంభోత్సవానికి భిన్న మైన అర్థాన్ని చేకూర్చారు బాడీక్రాఫ్ట్ సంస్థనుమంజుల్ గుప్తా స్థాపించగా, ప్రస్తుతం సాహిల్ గుప్తా (సీఈఓ), స్వాతి గుప్తా, డా. మిక్కీ సింగ్ (మెడికల్ డైరెక్టర్), సిద్ధార్థ్ నాయర్ (సెలూన్ ఆపరేషన్స్ హెడ్) నాయకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు హైదరాబాద్లో బాడీక్రాఫ్ట్ అనుభవం: నైపుణ్యంలో నిక్షిప్తమైన అందం, వ్యక్తిగత స్పర్శతో నూతన ఉత్తమతకు దారి.

# తెలంగాణ రజతోత్సవ వేడుకలకు తరలి వెళ్లిన కూకట్‌పల్లి జర్నలిస్టులు





కూకట్ పల్లి మేజర్ న్యూస్: తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని జలవిహార్ లో నిర్వహించిన కార్యక్రమానికి కూకట్ పల్లి జోన్ నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ ల ఆధ్వర్యంలో కూకట్ పల్లి చిత్తరమ్మ ఆలయం నుంచి బస్సులో జలవిహార్ కుచేరుకున్నారు. ”తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు ”నినాదంతో గత 25 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర సాధన ఆకాంక్షను నెరవేర్చడానికి సబ్బండ వర్గాలను, సకల జనులను, రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను ఏకతాటి పైకి తీసుకొచ్చిన ఘనత తెలంగాణ జర్నలిస్ట్ ఫోరంకే దక్కుతుందని కష్ట ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ , ఆర్కె దయాసాగర్ పేర్కొన్నారు. అక్షరాలను ఆయుదంగా మలిచి నాటి నుంచి తెలంగాణ కోసం పరితపించిన తెలంగాణ కలం యోధుడు అల్లం నారాయణ నేతృత్వంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ మనుగడ సాగించినంత కాలం తెలంగాణ మలిదశ ఉద్యమానికి తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం చేసిన తెలంగాణ అక్షర కలం కవాతు,అక్షర పోరు సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉంటుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులపై ఒత్తిడి పెంచి పరిష్కరించేందుకు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నాటి ఉద్యమ తరహాలో పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదా మహేష్, భాస్కర్ చారి, కైలాష్, తెల్ల హరికృష్ణ, మహేందర్ నాయక్, రహిమాన్, హరికుమార్, బలరాం, రాజు యాదవ్, షబ్బీర్, నరేష్ సిటీ టైమ్స్, నాగమణి, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్, నాగరాజు, ఆర్కే పటేల్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్‌గా సుధారెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్; నగరంలో జరుగుతునన చారిత్రాత్మక మిస్ వరల్డ్ 2025 పోటీలకు ప్రముఖ భారతీయ దాతృత్వవేత్త, వ్యాపారవేత్త సుధారెడ్డి ఎంపికయ్యారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఒక గుర్తింపు పొందిన మహిళా నాయకురాలిగా,మార్పు కోసం కృషి చేసిన వ్యక్తిగా బ్యూటీ విత్ ఏ పర్పస్ అనే మిస్ వరల్డ్ యొక్క దాతృత్వ సంస్థకు ప్రతినిధిగా వ్యవహరిస్తారు. ఈ నేపథ్యంలో ఆమె జూబ్లీహిల్స్లోని తన నివాసం వద్ద విలేకరులతో మాట్లాడారు. గ్లోబల్ అంబాసిడర్గా నియమించడం ఆనందంగా ఉందని తనను గ్లోబల్ అంబాసిడర్గా గౌరవించడాన్ని బాధ్యతగా భావిస్తానని అన్నారు. గ్రాండ్ ఫినాలేలో అంతర్జాతీయ న్యాయ నిర్ణేతల కమిటీలో కూడా తనను సభ్యురాలిగా చేర్చడం గర్వంగా ఉందన్నారు. బ్యూటీ విత్ ఏ పర్పస్ పేరుతో తాము 1972లో సంస్థను స్థాపించి మహిళలు, పిల్లలు తమ పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు ప్రేరణనివ్వాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. తనను గ్లోబల్ అంబాసిడర్గా ప్రకటించినందుకు మిస్ వరల్డ్ సంస్థ చైర్పర్సన్, వ్యవస్థాపకురాలు జూలియో మర్లీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ గ్లోబల్ వేదిక ద్వారా ప్రభావవంతమైన కార్యక్రమాలను బలోపేతం చేయడంతో పాటు మహిళలు, పిల్లలకు ఉపయోగపడే విధంగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. మూడున్నర దశాబ్ధాల తర్వాత మిస్ వరల్డ్ పోటీలు భారత దేశానికి తిరిగి రావడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె అన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రభుత్వ పరీక్షల విభాగం జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమీషనర్ జూపల్లి నర్సింగ్‌రావు పదవి విరమణ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోర్డు ఆఫ్ సెకండరి ప్రభుత్వ పరీక్షల విభాగం హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమీషనర్‌గా విధులు నిర్వహించిన జూపల్లి నర్సింగ్‌రావు పదవి విరమణ ఉత్సవ వేడుకలు శనివారం గన్‌ఫౌండ్రిలోని స్టాన్లీ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. జూపల్లి నర్సింగ్‌రావు పదవి విరమణ కార్యక్రమానికి భారీ సంఖ్యలో విద్యాశాఖ అధికారులు,సిబ్బంది,ఇతర శాఖల అధికార,సిబ్బంది, టీచర్ల యూనియన్ నేతలు,సభ్యులు,డి.ఈ.ఓ. కార్యాలయ అధికార,సిబ్బంది,వివిధ జోన్ల అధికార,సిబ్బంది,రజక కుల సంఘం నేతలు,అత్మీయులు, అభిమానులు,బంధు,మిత్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి,జూపల్లి నర్సింగ్‌రావు దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా జూపల్లి నర్సింగ్‌రావు తల్లిదండ్రులనుకూడ ఈ వేదికమీద ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జూపల్లి నర్సింగ్‌రావు మాట్లాడుతూ తన పదవి విరమణ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రతి ఒక్కరికి పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ అధికారులకు,ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరిఅని, తాను పదవినుంచి విరమణ కావడంవల్ల,గత మూడు దశాబ్దాలుగా తోటి ఉద్యోగులు,అధికారులతో ఎంతో అన్యోన్యంగా కల్సి ఉండి, ఆకస్మాత్తుగా వారిమధ్య నుంచి రిటైర్ అవుతున్నందుకు తనకు కాస్త బాధగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంనుంచి టి.ఎన్.జి.ఓ స్కూల్ ఏడ్యుకే షన్ డిపార్టుమెంట్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు,రజక సంఘం తరపున ఆంజయ్య, సీమల శంకర్, హరినాథ్‌తోపాటు వివిధ జోన్ల డిప్యూటీ ఈ.వో.లు,విద్యాశాఖ అధికార,సిబ్బంది తదితరులు పాల్గొని, జూపల్లి నర్సింగ్‌రావు దంపతులకు ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ లో అనేక పనులు పెండింగ్ లో ఉన్నాయని, దీనికి తగిన నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులు ప్రారంభానికి సత్వర చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ కోరారు. మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కార్పొరేటర్, జోనల్ కమిషనర్ రవికిరణ్ ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ..గౌతంనగర్ డివిజన్ లోని వివిధ కాలనీలలో నేటికీ కనీస సౌకర్యాలు లేక పోవడంతో, ఆయా కాలనీల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ వాసుల ఇబ్బందులు గుర్తించి ఇక నైనా అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేసి గౌతంనగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి సహకరించాలని కార్పొరేటర్ కోరారు. తన వినతికి, జోనల్ కమిషనర్ రవి కిరణ్ సానుకూలంగా స్పందించారని కార్పొ రేటర్ చెప్పారు. నిధులు మంజూరు కాగానే, డివిజన్ లో త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీని ప్రారంభించిన డి.ఎం అండ్ హెచ్‌ఓ.డా. వెంకటి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సికింద్రాబాద్‌లోని డి.ఎం.అండ్ హెచ్.ఓ. కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. వెంకటి మాట్లాడుతూ ప్రనతి ఒక్కరూ బాధ్యతగా తన తోటి వారికి,కుటుంబంలోని వారికి,సమాజానికి పొగాకు,పోగాకు ఉత్పత్తిని సేవించడంవల్ల కలిగే అనార్థాలపై అవగాహన తీసుకురావడం ఎంతో అవసరమన్నారు. దేశ,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి,కుటుంబ ఆర్థిక పరిస్థితి ఛిన్నాభిన్నం చేస్తుందని, ధూమ పానం,స్మోక్‌లెస్ టొబాకో,క్యాన్సర్,హృదయ ,శ్వాస,దంత ,కంటి డయాబెటిస్, ఇమ్యూనిటీ వ్యవస్థ దెబ్బతినడం జరుగుతుందన్నారు. జిల్లాలోని వైద్యులు, సిబ్బంది,ఆశా కార్యకర్తలు,విద్యార్థులు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డా. అశ్రితారెడ్డి,ప్రొగ్రామ్ ఆఫీసర్ ,జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు,సూపర్‌వైజర్ స్టాఫ్,సిబ్బందిఅవంతి డిగ్రీ కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ బోనాల కమిటీకి నూతన అధ్యక్షుడిగా కట్ట శ్రీనివాస్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : గంగపుత్ర సంఘం సబ్జిమండి అధ్యక్షుడు దొర్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవ కమిటీ 2025-26 సంవత్సరానికి నిర్వహించిన అధ్యక్ష ఎన్నికలు ఘనంగా జరిగాయి. 51 సంవత్సరాల పూర్వపు సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కమిటీకి నూతన అధ్యక్షుడిగా కట్ట శ్రీనివాస్ను ఎన్నుకున్నారు.కట్ట శ్రీనివాస్ తండ్రి కీ.శే. కట్ట నర్సింహ్మా గతంలో ఈ ఉత్సవాలను విశేషంగా నిర్వహించిన దృష్ట్యా, వారసత్వంగా ఆయన కుమారుడు శ్రీనివాస్కి ఈ బాధ్యత అప్పగించామని కమిటీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఎన్నికల కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దొర్తుల శ్రీనివాస్తో పాటు సంఘ కార్యవర్గ సభ్యులు, భక్తులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. బోనాల ఉత్సవాల నిర్వహణలో అనుభవం కలిగిన కట్ట శ్రీనివాస్ నాయకత్వంలో ఈ ఏడాది గోల్కొండ ఎల్లమ్మ ఉత్సవాలు మరింత భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడుతాయన్న ఆశాభావం భక్తవర్గాల్లో వ్యక్తమవుతోంది.

# కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పలేక సీఎంపై అనుచిత వ్యాఖ్యలు: సోహెల్.



మలక్‌పేట్, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్సీ కవిత అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుచితంగా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ (ఎన్ ఎస్ యు ఐ) లీడర్ మహమ్మద్ సోహెల్ మండిపడ్డారు. కవిత పేర్కొన్న కెసిఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు, కోవర్టులు ఎవరో చెప్పాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కెసిఆర్ కు కవిత రాసిన లేఖ లీక్ కావడంతో కేటీఆర్ కు ఏం మాట్లాడాలో తెలియక సీఎం పై అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారు. ఇప్పటికైనా కేటీఆర్ బుద్ధి మార్చుకోవాలి అని మహమ్మద్ సోహెల్ పేర్కొన్నారు. వచ్చే గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎలక్షన్స్ లలో 100 సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ పార్టీ సత్తా ఏమిటో కేటీఆర్ కి రుచి చూపిస్తామని సోహెల్ పేర్కొన్నారు.

## పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి–డి.ఆర్.ఓ. వెంకటాచారి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జూన్,3వ తేదినుంచి జూన్,13వ తేదివరకు జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను ప్రశాంతంగా,సజావుగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని డి.ఆర్.ఓ. ఛాంబర్‌లో పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్ష నిర్వహణకు సంబంధించి నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని పరీక్షల ఏర్పాట్లను సమీక్షించారు. జూన్,3వ తేదినుంచి 13వ తేదివరకు జరుగనున్న పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకుగాను జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షకు మొత్తం 10,572 మంది విద్యార్థులు హాజరు కానున్నరని,ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.30 గంటలనుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు జరుగుతాయని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ అధికారులు పరీక్ష కేంద్రాలపై నిఘా ఉంచాలని,రూట్ ఆఫీసర్ వాహనాలకు అవసరమైన సంఖ్యలో ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రాలచుట్టూ 144 సెక్షన్‌ను అమలు చేయాలని,సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసి వేయించాలన్నారు. ట్రాఫిక్ పోలీసులు ప్రశ్నాపత్రాల డెలివరీ,విద్యార్థుల రాకపోకలకు ఏలాంటి అంతరాయం కలుగకుండా ట్రాఫిక్‌ను సజావుగా సాగేలా చూడాలన్నారు. విద్యార్థులకోసం ఆర్టీసి వారు ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖవారు వైద్య సామాగ్రి,ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అన్ని కేంద్రాల్లో ఉంచాలని,విద్యుత్ అధికారులు,విద్యుత్‌కు ఏలాంటి అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. పరీక్ష నిర్వాహణ పర్యవేక్షణకు రెవెన్యూ శాఖనుంచి నలుగురు సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగులను ఫ్లయింగ్ స్క్వాడ్‌లుగా నియమించడం జరిగిందన్నారు. విద్యార్థులందరు పరీక్ష కేంద్రాలకు ఒక ముందే చేరుకోవాలని,ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించరని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో అడిషనల్ డి.సి.పి.లు రాందాస్ తేజావత్, ఎన్. భాస్కర్,డి.ఈ.ఈ. జహంగీర్,ఎం.సి.హెచ్.ఆర్.డి.హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ మేనేజర్ మహ్మద్ జహంగీర్,నాంపల్లి డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లుతోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 39 అధికార,పోలీస్ సిబ్బంది పదవి విరమణ కార్యక్రమం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 39 మంది పోలీసు అధికార,సిబ్బంది శనివారం పదవి విరమణ చేశారు. ఈ మేరకు శనివారం బంజారహిల్స్ రోడ్ నెం.12లోని నగర పోలీస్ కమీషరేట్ హాల్‌లో ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అధ్యక్షతన పదవి విరమణ కార్యక్రమం జరిగింది. శనివారం మొత్తం 39 మందిలో ఒకరు ఏ.సి.పి.,ఆర్.ఏ.–1,ఎస్.ఐ.లు 16 మంది,ఎ.ఎస్.ఐ.లు11,హెచ్.సి.లు8,ఎల్.జి.ఈ.–2లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా పదవి విరమణ చేసిన వారందరికి శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవి విరమణ తర్వాత ఏవరుకూడా బాధతో వెళ్ళవద్దని,అందుకే మీకు పదవి విరమణ రోజునే అన్ని రకాల బెనిఫిట్స్ అందేవిధంగా ప్రయత్నిస్తున్నామన్నారు. పదవి విరమణ చేసిన వీరందరికి సహకరించిన వారి కుటుంబ సభ్యులందరికికూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు,ప్రతి నిత్యం మీరందరు కుటుంబంకోసం ఏదో ఒకటి




చేస్తుండాలన్నారు. రిటైర్‌మెంట్ అనంతరం ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని,మిగిలిన శేష జీవితాన్ని మీ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ పరిమళ హానా నూతన్,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి.ఎస్.చైతన్యకుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ శ్రీనివాస్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శంకర్‌రెడ్డితోపాటు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన జూపల్లి నర్సింగ్‌రావును సత్కరించిన నాంపల్లి జోన్ డిప్యూటీ ఈ.ఓ. వేంకటేశ్వర్లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోర్డు సెకండరి ప్రభుత్వ పరీక్షల విభాగం హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమీషనర్‌గా విధులు నిర్వహించిన జూపల్లి నర్సింగ్‌రావు శనివారం రిటైర్ అయ్యారు. ఈ మేరకు గన్‌ఫౌండ్రి చిరాగ్‌లేన్‌లోగల స్టాన్లీ బాలికల ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేకంగా జూపల్లి నర్సింగ్‌రావునుకల్సి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. జూపల్లి నర్సింగ్‌రావునుకల్సి సత్కరించిన వారిలో నాంపల్లి,గోల్కొండ జోన్‌ల డిప్యూటీ ఈ.వో. క్లర్క్‌లు మహ్మద్ నసీర్,ఏజాజ్ తదితరులు ఉన్నారు.

# ఢోలక్ కృష్ణ సతీమణి భారతికి చెక్కును అందజేసిన రాష్ట్ర కురుమ సంఘం నేతలు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సీనియర్ నాయకుడు,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు అవార్డు గ్రహీత,జియాగూడ ముద్దుబిడ్డ,సామాజీక,ధార్మిక వ్యక్తి ఢోలక్ కృష్ణ (73)ఆకాలంగా అనారోగ్యంతో మృతి చెందడం ఎంతో శోచనీయమని, ఆయన అధ్యాత్మిక,సామాజీక భజన రంగానికి,కురుమ సంఘానికి,సామాజీక సేవ రంగానికి అందించిన సేవలు ఎంతో మర్చిపోలేనివని రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శిబండారు నారాయణ,కార్యదర్శి కొలుపుల నరసింహ,జంట నగరాల కురుమ సంఘం అధ్యక్షులు ఎన్.వినోద్‌కుమార్,కె. బుచ్చయ్యలు పేర్కొన్నారు. శనివారం వారు జియాగూడ కురుమ బస్తీలోని ఢోలక్ కృష్ణ నివాసానికి విచ్చేసి,తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు యెగ్గే మల్లేశం, ఆదేశాల మేరకు సంఘం తరపున అంత్యక్రియలకు రూ.25వేలు,దశ దిన కర్మకు రూ.50 వేల ఆర్థిక సహాయం చెక్కును డోలక్ కృష్ణ సతీమణి భారతికి,కొడుకులు ఉల్పే శ్రీనివాస్,ఉల్పే శ్రీధర్,కూతుళ్లు జి. ంగీత, జి. జ్యోతి, అల్లుళ్లు జి. వేంకటేష్, జి. సంతోష్, ఉల్పే శ్రీనివాసులకు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కొరే రాములు,దేవర మహేష్,డి. ఈశ్వరయ్య,దేవర శివశంకర్, గంగాల హనుమంతరావు,కాలే అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నందనవనంలో పరిశుభ్రతపై స్పెషల్ డ్రైవ్




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ , డిప్యూటీ కమిషనర్ సివా ఇస్లావత్ శానిటేషన్ డి ఈ నగేష్ నాయక్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి డివిజన్ పరిధిలోనీ నందనవనంలోసానిటైజేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలని నందనవనం మరియు ఇతర కాలనీలలో తిరుగుతూ ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ వర్షాకాలం లో ప్రబలే అంటూ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు కార్పొరేటర్ తెలిపారు. డివిజన్లో పరిధిలోని అన్ని కాలనీలలో కాలనీలలో సానిటైజేషన్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పరిసరాలు ఉంచుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆమె కోరారు. నిత్యం కాలనీవాసులకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ అందరి సహకారంతో సీజనల్ వ్యాధులను దరిచేరకుండా ముంచటమే ఈ స్పెషల్ డ్రైవ్ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దేరంగుల కృష్ణ ,సతీష్ గౌడ్, మమత, మల్లేష్ గౌడ్ ,జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆంజనేయ ఆలయాన్ని దర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధి లోని ఓల్డ్ మల్కాజిగిరి ఆంజనేయ స్వామి దేవాలయం వునః ప్రారంభం సందర్భంగా చేపట్టిన దేవతామూర్తుల విగ్రహాల ప్రతి ష్టాపన మహోత్సవంలో భాగంగా ఆలయ డెవలప్ మెంట్ కమిటీ ప్రతినిధుల ప్రత్యేక ఆహ్వానం మేరకు శనివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆలయాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక వూజా కార్యక్రమానికి హజరైన ఆయనను, ఆలయ కమిటీ ప్రతినిధులు వూలమాల, శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, ఆంజనేయ స్వామి దేవాలయం డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ప్రతీ ఒక్కరూ ధుమపానంకు దూరంగా ఉండాలి : ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,వివేకానంద నగర్ డివిజన్ ఏ.ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్‌ఆ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ వారి స్టాఫ్ తో పొగాకుకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూప్రతీ ఒక్కరూ ధుమపానంకు దూరంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా పొగాకు ఉత్పత్తులను తీసుకోవద్దన్నారు. పొగాకు తీసుకోవడంతో పలు రోగాలకు గురికావాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ స్టాఫ్ డా.శ్రావణి కుమారి ( గైనకాలజిస్ట్ ), డా.ప్రభాకర్ ( రేడియాలజిస్ట్ ), డా. సాయి మనోజ్ రేడియాలజీ అంకాలజిస్ట్, సాయి బాబా సంయుక్తంగా ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు నర్సింహా నాయుడు, పీ.ఎస్ రాజు, నర్సింహా రెడ్డి, ఏకాంబరం కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది : ఎమ్మెల్యే



కూకట్ పల్లి మేజర్ న్యూస్,ప్రతి కార్యకర్త కు పార్టీ అండగా ఉంటుందని ప్రజలు మళ్లీ కెసిఆర్ ని కోరుకుంటున్నారని తిరిగి కచ్చితంగా కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు క్యాంపు కార్యాలయంలో శనివారం శేరి లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఇందులో ప్రధానంగా రాబోవు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలకు సంబంధించి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి కెసిఆర్ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృాఎద్ధి ప్రతి ఒక్కరికి వివరించాలని సూచించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని సంక్షేమము ..అభివృాఎద్ధి పక్కనపెట్టి ప్రజల్ని హింసించి డబ్బులు వసూలు చేసుకోవడమే కాంగ్రెస్ పార్టీ పనిగా తయారైందని వివరించారు. అలాగే కెసిఆర్ కాలేశ్వరం విచారణ సందర్భంగా సంఘీభావం తెలపాలని సూచించారు. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగి ఎత్తిపోయారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు...

# ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేయాలి

- బిఆర్ఎస్ నేతలు జిహెచ్ఎంసి నిధులను కాళేశ్వరంకు తరలించారు
- స్థానిక ఎమ్మెల్యే ఇగోను వదిలి ప్రజల కోసం పని చేయాలి
- బికెఎస్ గ్రౌండ్ పార్క్ అభివృద్ధి పనుల పరిశీలనలో మధు యాష్కి గౌడ్

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం ఫేస్–2 బికెఎస్ గ్రౌండ్లో సుమారు 30 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్రెడ్డి, కాలనీ వాసులతో కలిసి శనివారం టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బికెఎస్ గ్రౌండ్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా నిలిచిందని, ప్రశ్నించిన వారిపై యువత మత్తులో దౌర్జన్యాలకు దిగి కాలనీ వాసులను భయభ్రాంతులకు గురి చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. కార్పోరేటర్ దృష్టికి కాలనీ వాసులు ఈ విషయాన్ని తీసుకురావడంతో పోలీసులతో మాట్లాడి వారి సహకారంతో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పామన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు తిరుగుతున్న బిఆర్ఎస్ నేతలు అక్కడ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేసిన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి ఇగోను పక్కనబెట్టి ప్రజల కోసం పని చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి పని చేయాలని సూచించారు. కాంట్రాక్టర్ల కమీషన్ల కోసం పని చేసిన బిఆర్ఎస్ నేతలు జిహెచ్ఎంసి నిధులను కూడా కాళేశ్వరం కు తరలించారని ఆరోపించారు. గ్రేటర్లో ప్రజలు చెల్లిస్తున్న పన్నులను వారి అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కెటాయిస్తున్నట్లు మధు యాష్కి తెలిపారు. వనస్థలిపురం ఫేస్ 2 బికెఎస్ గ్రౌండ్ లో పార్క్ సుందరీకరణ, వాకింగ్



ట్రాక్, యోగా షెడ్ మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీలో నాలుగు రోడ్ల అభివృద్ధికి సుమారు 60 లక్షల రూపాయల నిధులు వెచ్చిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్రెడ్డి, ఎల్బీనగర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణమాధవి, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్, హైదారాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్లు నేలపాటి రామారావు, పాశం అశోక్గౌడ్, నాయకులు గజ్జి భాస్కర్ యాదవ్, సామ మహేశ్వర్రెడ్డి, కొండోజు శ్రీనివాస్, రమేష్ నాయక్, బాల్రెడ్డి, భాను, కవిత, సాయి కిరణ్గౌడ్, చంటి, శోభ, సబీర రామ్రెడ్డి, వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# హిందూ మతం సంస్కృతి సాంప్రదాయాలకు మూలం: ప్రముఖ సినీ నటుడు సుమన్



రవీంద్రభారతి, మేజర్న్యూస్: జీవన పరమార్థం శాంతి సామరస్యాలని, అనురాగ బంధాలని వాటిని పరిరక్షించేది సంగీత సాహిత్యాది కళలేనని ప్రముఖ సినీ నటులు డాక్టర్ సుమన్ తల్వార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలో ప్రముఖ జానపద సంగీత గురువులు పద్మజావిశ్వాస్ సమర్పించిన జనపదం – జానపదం సంగీత కార్యక్రమం రవీంద్ర భారతిలో ఘనంగా జరిగింది. ప్రముఖ నటులు, యువకళా వాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటులు సుమన్ తల్వార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సంగీత కళాకారులను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రసంగిస్తూ ప్రపంచంలోని అన్ని మతాలు ఎన్నో ఉన్న, మన మాతృభూమి హిందూ ధర్మంతో అనాదిగా ప్రణవిల్లితోందని మన కళలను,మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవటమే మన ధర్మం అని అన్నారు. ఈ సందర్భంగా జానపద సంగీత గురువు పద్మజావిశ్వాస్ను ఘనంగా సత్కరించి' నవకళ తరంగిణి' బిరుదు ప్రదానం చేశారు. ఇంకా సభలో ప్రముఖ సాహితీవేత్త కళారత్న డా.పార్వతీశం, జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా, దైవజ్ఞశర్మ, ప్రముఖ నాట్య గురువు శ్రీవాణి, రఘుశ్రీ అతిథులుగా హాజరై పద్మజా విశ్వాస్ ప్రత్యేకతను వివరించి అభినందనలు తెలిపారు. సభా కార్యక్రమానికి ముందు జరిగిన జనపదం –జానపదం కార్యక్రమము లో పద్మజా విశ్వాస్ పలు అన్నమయ్య కీర్తనలను,అంతే నాకు చాలు తమలపాకు తొడిమే పదివేలు,బండి రా పోగ బండిరా, ఎల్లి ఏల ఎల్లి ఏల మొదలైన జానపద గేయాలను ఆలపించి తరాల అంతరాలను రాగాలతో కలిపి సంగీత వారసత్వాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శరణ్య, అనన్య, సోని, శివాత్మిక, వర్షిణి, రాజ్ కుమార్ పాల్గొన్నారు. వాసు తబలాపై,కీబోర్డ్పై రాజేశ్ వాద్య సహకారం అందించారు. సభా కార్యక్రమానికి వ్యాఖ్యాతగా బుర్ర మోహన్ కృష్ణ వ్యవహరించగా, శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి, వేణుగీతిక, రఘు శ్రీలు సభా సమన్వయం గావించారు.

# సెట్విన్ కార్యకలాపాల విస్తరణకు ఏర్పాట్లు –ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్లోని సెట్విన్ కేంద్రం కార్యకలాపాలను విస్తరించేందుకు ఏర్పాట్లు జరుపుతున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. సీతాఫలమండిలోని సెట్విన్ కేంద్రంలో నిర్మిస్తున్న కొత్త భవనాల నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా చేపట్టిన నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత దశాబ్ద కాలంలో సెట్విన్ ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన పేద, మధ్య తరగతుల విద్యార్థులకు శిక్షణను కల్పించి ఉపాధిని ఏర్పరిచామని, మరిన్ని కొత్త కోర్సులను ప్రారంభించేందుకు వీలుగా అదనంగా వసతిని కల్పించేందుకు భవనాలను నిర్మిస్తున్నామని పద్మారావు గౌడ్ తెలిపారు. కొత్తగా మరో రెండు అంతస్తులను సెట్విన్ కార్యకలాపాలకే కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతాఫలమండి సెట్విన్ సెంటర్ ఇంచార్జ్ అనిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రియల్ ఎస్టేట్ ఏజెంట్ మారు వేషంలో కిలాడీ లేడీ దొంగతనం

- సీసీ టీవీ ఫుటేజీలతో లేడీని పట్టుకున్న పోలీసులు
- రూ8లక్షల గోల్డ్, సిల్వర్ అర్నమెంట్స్ స్వాధీనం




హైదరాబాద్, మేజర్న్యూస్: మారువేషం ధరించి రాత్రి వేళల్లో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డ కిలాడీ లేడిని వారాసిగూడ పోలీసులు అరెస్టు చేశారు. నిందితురాలి నుండి 8 లక్షల విలువైన నగదు బంగారు వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తూర్పు మండల అదనపు డీసీపీ నరసయ్య తెలిపారు. వారాసిగూడ పోలీస్ స్టేషన్లో ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మచ్చ బొల్లారం ప్రాంతానికి చెందిన గడ్డమీద విజయ అనే మహిళ రియల్ ఎస్టేట్ ఏజెంట్గా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 23వ తేదీన వారాసి గూడలో దుర్గా అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంట్లో దొంగతనం చేసినట్లు వెల్లడించారు. దొంగతనం చేసే క్రమంలో ఇంట్లోకి ప్రవేశించేటప్పుడు చీరలో వచ్చి దొంగతనం చేసి మారు వేషంలో బయటకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. చీరలో వచ్చిన విజయ ఇంట్లో తాళాలు పగలగొట్టి అల్మారలో ఉన్న నగదు విలువైన బంగారు ఆభరణాలను అపహరించుకొని తిరిగి వెళ్ళేటప్పుడు చీరను విడిచి, ప్యాంట్ షర్ట్ మాస్క్ ధరించి పరారైనట్లు పోలీసులు తెలిపారు. తీర్థయాత్రల కోసం బాధిత కుటుంబం శ్రీకాళహస్తికి వెళ్లిన నేపథ్యంలో దొంగతనం జరిగినట్లు స్థానికులు సమాచారం ఇచ్చారని పోలీసులు తెలిపారు. ఎట్టకేలకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న వారాసి గూడ పోలీసులు 500 సీసీ కెమెరాలు పరిశీలించి నిందితురాలు విజయను పట్టుకున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఇదివరకే దుర్గాకు విజయ పరిచయం ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితురాలు గడ్డమీద విజయ గతంలో పలు కేసులలో నిందితురాలు అని పోలీసులు తెలిపారు.కేసును చేధించిన పోలీస్ సిబ్బందిని అడిషనల్ డీసీపీ అభినందించారు.



కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తగా మిత్రుడు పూల నాగరాజు నియమితులైన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్. కార్యక్రమంలో కార్తీక్ ముదిరాజ్ ,విశాల్, గౌని భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.... **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్**

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# విధుల నిర్వహణలో సమర్ధుడు డాక్టర్ రాజేంద్రనాథ్

**కోవిడ్ సమయంలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారు. - వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ వెల్లడి**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కోవిడ్ సమయంలో కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించి, నేటి వరకు ఎలాంటి మచ్చ లేకుండా పదవీ విరమణ చేయడం అభినంద నియమని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. శనివారం కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, హైదరాబాద్ జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజేంద్రనాథ్ పదవి విరమణ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ సత్కరించారు. అనంతరం నూతన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ బాబు మాట్లాడుతూ.. డాక్టర్ రాజేందన్రాథ్ సౌమ్యులు, మంచి మనిషి స్థిత ప్రజ్ఞుడని కొనియాడారు. కోవిడ్ సమయంలో ఎంతో ఓపికగా అటు రోగులను ఇటు ఉద్యోగులను కాపాడుతూ ఎంతో సమర్ధవంతో విధులు నిర్వహించారని అన్నారు. ఆయన వైద్యరంగంలో చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందన్రాద్ దంపతులకు కు పూల బొకే అందించి శాలువా కప్పి జ్ఞాపికతో ఘనంగా వైద్యులు సన్మానించారు. అనంతరం పలువురు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన రోగులకు అందించిన సేవలు, వైద్యులతో వైద్య సిబ్బందితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. పలువురు ఆయనకు పూల బొకేలను అందించి, శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా నూతన డి సి హెచ్ ఎస్ డాక్టర్ సూర్య శ్రీ,,ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన, నాంపల్లి ఏరియా ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ చంద్రారెడ్డి, మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, హైదరాబాద్ జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ జయమాలిని, వైద్యులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ స్వప్న, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, వైద్యులు, నర్సింగ్ సూపర్డెంట్ సమంతకమని మరియా,పద్మ, షాహిదా బేగం, వివిధ హాస్పిటల్ నుంచి వచ్చిన వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, పలువురు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రియ, ఆదిత్య బిర్లా జ్యువెలరీ, తన మొట్టమొదటి ప్రాంతీయ కళాఖండం 'అనంతర'ఆవిష్కరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్: 'అనంతర' ఒక ఆభరణం మాత్రమే కాదు. ఇది భారతీయ సంస్కృతి, భక్తి, స్త్రీ శక్తికి నిదర్శనం. ఆదిత్య బిర్లా జ్యువెలరీ బ్రాండ్ ఇంద్రియ మొదటి ప్రాంతీయ కళాఖండం అనంతరను శుక్రవారం హైదరాబాద్లో ఆవిష్కరించింది. 22 క్యారెట్ల బంగారంతో రూపొందించిన ఈ ప్రత్యేక ఆభరణం హైదరాబాద్ ఆధ్యాత్మికత, కళాత్మకతకు ప్రతిరూపంగా నిలుస్తుంది. సృష్టి, సమతుల్యత, రక్షణ శాశ్వత రీతిని సూచించే ఇతిహాసాల నుంచి స్ఫూర్తి పొందిన ఈ కలెక్షన్ ప్రతి డిజైన్లో దైవ తత్వం ప్రతీబింబిస్తుంది. ప్రతీదీ ప్రేమ, భక్తి, సంప్రదాయ శిల్పకళకు ఆదర్శంగా నిలుస్తుంది. ఈ హారంలో వులిగోరు ప్రకాశం, కూర్మ, నాగ, ఓం, స్వస్తిక్ వంటి పవిత్ర చిహ్నాలు కలవు. కాలాన్ని అధిగమించిన కారీగరి ఈ పొరను మరింత ప్రత్యేకంగా మారుస్తుంది. మూడో పొర లక్ష్మి బొట్టు మాల, లక్ష్మి దేవిని ప్రాతినిధ్యం వహిస్తుంది. ఆమె కృపను శ్రీ మహా విష్ణువు శంఖం నుంచి ప్రసరిస్తుంది. ఈ మాలలో శ్రేవేంకటేశుని దివ్య ప్రతిభ, గజం (ఏనుగు), నెమలి వంటి పవిత్ర చిహ్నాలతో మిళితమై ఉంది. 'అనంతర' ద్వారా ఇంద్రియ భారతదేశవు సాంస్కృతిక వైవిధ్యాన్ని గౌరవించే అద్భుత ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా ఇంద్రియ సీఈఓ సందీప్ కోహ్లీ మాట్లాడుతూ 'అనంతర'తో భారతీయ కళ, ఆధ్యాత్మికతకు సంరక్షకులుగా ఉన్నామన్నారు. హైదరాబాద్ ఆధ్యాత్మిక గుండె నుంచి ప్రేరణ పొందామన్నారు. దేవాలయ శిల్పాల్లో చెక్కబడిన చిత్రాలు, తరతరాలుగా వినిపిస్తున్న భక్తి గాధలను సజీవమైన



సాంస్కృతిక వ్యక్తీకరణగా మలచాలన్న మా నిబద్ధతకు ప్రతీక అన్నారు. ఇవి భగవంతుడి కళాత్మకత పట్ల మన ప్రేమకు ప్రతిధ్వనిలా నిలుస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ప్రొడక్ట్ డిజైన్, రీసెర్చ్, డెవలప్మెంట్ హెడ్ అభిషేక్ రస్తోగీ మాట్లాడుతూ 'అనంతర' డిజైన్ అనేది ఒక చైతన్యవంతమైన ప్రయాణం అన్నారు. ప్రతి పొర, ప్రతీ మోటిఫ్ కూడా హైదరాబాద్ ఆధ్యాత్మిక పరిసరాల సారాన్ని అందించాలన్న సంకల్పంతో రూపొందించామని తెలిపారు. ప్రాచీన కళా సంపదను, ఆధునిక సౌందర్య దృక్పథంతో మిళితం చేస్తూ.. శ్రీ మహా విష్ణువు గాధలు, భక్తి చరిత్ర ప్రతి దానిలో ప్రవహించేలా కృషి చేశామన్నారు. ఇంద్రియ 2024లో ప్రారంభమైంది. భారతదేశవ్యాప్తంగా వేగంగా విస్తరించింది. ఉత్తర, దక్షిణ, పడమర భారతదేశంలో గట్టి స్థానం సంపాదించింది. మొత్తం 22 స్టోర్లు ఉన్నాయి. ఢిల్లీలో ఐదు, ముంబయిలో మూడు, హైదరాబాద్లో మూడు, ఆహ్మదాబాద్ రెండు, జైపూర్ రెండు, వుణేలో రెండు, ఒక్కొకటి ఇండోర్, సూరత్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర్రపదేశ్లో ఉన్నాయి.

## ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని, ముఖ్యంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తూ, ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద బి.విజయ లక్ష్మికి రూ.60,000, ఎర్రబెల్లి స్మకు రూ.60,000 సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ పేదలకు కొండంత అండగా మారిందాన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ కేసులో సంతోష్రెడ్డి, శ్రీకాంత్లు రిమాండ్

- నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్ను విక్ర యించిన సంతోష్రెడ్డి
- పరారీలో మరో ఇద్దరు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃనకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్ను విక్రయించిన కేసులో వనస్థలిపురం పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం పోలీస్స్టేషన్ పరిధిలోని బిఎన్రెడ్డినగర్కు చెందిన సంతోష్రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారి. హబ్సిగూడ కు చెందిన సునీత రాణి 1997లో ఇంజాపూర్లో 472 గజాల ప్లాట్ కొనుగోలు చేసింది. సునీతరాణి అమెరికాలో ఉండడంతో ఇండియాకు వచ్చినపుడు తన ప్లాట్ను చూసుకొని వెల్తుండేది. ఈ క్రమంలో సంతోష్రెడ్డి సునీతరాణి ఆధార్ కార్డును మార్ఫింగ్ చేసి నకిలీ పత్రాలు సృష్టించి 2022లో శ్రీ కాంత్ అనే వ్యక్తికి విక్రయించారు. సునీతరాణి



సోదరుడు వెంకటరామ్కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేయడంతో వాస్తవాలు వెలుగు చూశాయి. దీంతో సంతోష్రెడ్డి, శ్రీ కాంత్లను అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్కు తరలించారు. ఈ కేసులో మరో ఇద్దరు పాత్ర కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## హైదరాబాద్లో నేర నిరోధకంలో పౌరుడి అసాధారణ సత్సాహసం కలీం అలీకి పోలీసు శాఖ సన్మానం




బంజారాహిల్స్, మేజర్ న్యూస్ : బంజారా హిల్స్లోని ఇబ్రహీం నగర్కు చెందిన 37 ఏళ్ల వ్యాపారవేత్త మిస్టర్ కలీం అలీ, నేర నిరోధకంలో అసాధారణ పౌర బాధ్యతను ప్రదర్శించి, హైదరాబాద్ వెస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 30 ఏళ్ల షేక్ హమీద్ అనే హఠాత్తు నేరస్తుడిని ధైర్యంగా పట్టుకుని, వెంటనే పోలీసులకు అప్పగించినందుకు ఆయన ఈ గౌరవాన్ని పొందారు. మే 29-30, 2025 మధ్య రాత్ర వెంకటేశ్వర నగర్, బంజారా హిల్స్లో జరిగిన ఇంటి చోరీ (క్రైం నెం. 473/2025)లో ఛ1.1 లక్షల విలువైన డెల్ ల్యాప్టాప్ చోరీకి గురైంది. కలీం అలీ చేత పట్టుబడిన షేక్ హమీద్, ఈ చోరీతో పాటు యమహా సిగ్నస్ వాహనం (క్రైం నెం. 474/2025), రాగి మరియు ఇత్తడి పాత్రలు, నగదు (క్రైం నెం. 475/2025), గీజర్ (క్రైం నెం. 476/2025) చోరీలకు పాల్పడినట్లు అంగీకరించాడు. చోరీకి గురైన ల్యాప్టాప్, వాహనం తిరిగి స్వాధీనం చేసుకోబడ్డాయి.భారతీయ నాగరిక సురక్ష సంహిత ()లోని నిబంధనలకు అనుగుణంగా, కలీం అలీ వేగంగా, బాధ్యతాయుతంగా చర్యలు తీసుకుని, సమాజ భద్రతకు దోహదపడ్డారు. ఆయన చర్యలు పౌరులందరికీ ఆదర్శంగా నిలిచాయి.షేక్ హమీద్ను నాంపల్లిలోని గౌరవనీయ అడిషనల్ చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, భారతీయ న్యాయ సంహిత () సెక్షన్లు 331(4), 305 కింద అభియోగాలు నమోదు చేయబడ్డాయి. ఆయన హఠాత్తు నేరస్తుడని, విడుదలైతే ప్రమాదకరమని పోలీసులు 14 రోజుల జుడీషియల్ రిమాండ్ కోరారు.కలీం అలీ యొక్క అసాధారణ పౌర బాధ్యత, హఠాత్తు నేరస్తుడిని పట్టుకోవడంతో పాటు బహుళ కేసుల పరిష్కారానికి దారితీసింది. ప్రతి పౌరుడు సమాజ భద్రతలో కీలక పాత్ర పోషిస్తాడని ఇది స్పష్టమైన సందేశం. మరిన్ని మంది పౌరులు పోలీసులతో సహకరించి, హైదరాబాద్ను నేర రహిత నగరంగా తీర్చిదిద్దాలని మేము ప్రోత్సహిస్తున్నాము, అని వెస్ట్ జోన్ డీసీపీ తెలిపారు.

## సంఘీభావం




వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లీం సంఘాలు.పలు పార్టీనేతలు ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఆమ్ ఆద్మీపార్టీ అధ్యక్షుడు డి.సుధాకర్రెడ్డి ఆధ్వర్యంలో సంఘీభావంగా ర్యాలీతో సభకు హాజరై ధర్నాకు తమ మద్దతు తెలిపారు. –ముషీరాబాద్,మేజర్న్యూస్

## ధర్నా




కేంద్రప్రభుత్వం తీసుకువస్తున్న వక్ఫ్బిల్లును వ్యతిరేకిస్తూ ఇందిరాపార్కు వద్ద పలు పార్టీల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముస్లీం సమాజం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా మహిళలు బిల్లును వ్యతిరేకిస్తూ మండుటెండలో ధర్నా చేసారు. ఓ బాలుడు రాజ్యాంగపుస్తకాన్ని చూపుతూ ధర్నాలో పాల్గొనడం విశేషంగా కన్పించింది!–**ముషీరాబాద్,మేజర్న్యూస్**

# కూకట్‌పల్లి మలబార్ గోల్డ్‌లో మైండ్ డైమండ్ షో




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రపంచంలో అతిపెద్ద జ్యువెలరీ సంస్థ లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కూకట్ పల్లి శాఖ ఆధ్వర్యంలో మే 31 నుండి జూన్ 8 వరకు మైన్ డైమండ్స్ షో ని ప్రారంభించారు . వినియోగదారులు , శ్రేయోభిలాషుల సమక్షంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధులు డైమండ్ షోరూం ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజు ధరించి నగలు , వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు అందుబాటులో ఉంచమన్నారు. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువతో పది శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు . మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందించడం జరుగుతుందన్నారు .ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు , నికరబరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరలు పెట్టి ఆభరణాలకు జీవిత కాలం ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం మరియు వజ్రాలపై 100% విలువ నూరు శాతం వి ఐ ఎస్ హోల్ మార్క్ తో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించి ఐజిఐ జిఐఏ ధృవీకరించిన వజ్ర వర్ణాలు బై బ్యాగ్ గ్యారెంటీ నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తున్నామని మలబార్ గోల్డ్ ప్రతినిధులు తెలిపారు. భారతదేశంలో 400 పైగా షో రూమ్ లతో 14 హోల్‌సేల్ యూనిట్లు కలిగిన మలబార్ గోల్డ్ అండ్ జువెలరీ రిటైలర్లలో ఆరవ స్థానంలో నిలిచి రిలాయటి యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్లో 19వ స్థానాన్ని కైవసం చేస్తుందన్నారు. కూకట్ పల్లి షోరూమ్ లో ఏర్పాటు చేసిన డైమండ్ షో మే 31 నుంచి జూన్ 8 వరకు కొనసాగుతుందని బంగారం, డైమండ్స్ కొనుగోలు చేసే వినియోగదారులు మైన్ డైమండ్ షోలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంత దూరమైన వెళ్తా..

### – జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ

హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంత దూరమైన వెళ్తానని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. శనివారం ఆయన జలమండలి కార్యాలయాన్ని బీజేపీ కార్పొరేటర్లతో ముట్టడించారు. జిహెచ్ఎంసి, జలమండలి అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో డ్రైనేజీ సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. వచ్చే వర్షాకాలం ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవని ధ్వజమెత్తారు. దీంతో ఎండి అశోక్ రెడ్డి స్పందించి సమస్యలు పరిష్కరిస్థామన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శివారు ప్రాంతమైన డివిజన్ పేరుకే విశ్వనగరం కానీ ఇంకా కొన్ని విధులలో గోడలపై సెప్టిక్ ట్యాంక్ కొరకు సంప్రదించండి అని గోడలపై రాతలు కనిపిస్తుంటాయి, కావున నూతన భూగర్భ డ్రైనేజ్ లైన్లను సాంక్షన్లు ఇవ్వాలని ఎండీని కోరారు. హయత్ నగర్ శివారు ప్రాంతమైన నోటిఫైడ్ స్లమ్ములు వీరన్న గుట్టకు, ఎల్ ఐ సి వీకర్ సెక్షన్ కాలనీ మరయు బృందావన్ కాలనీలలో జీరో కనెక్షన్ ఇవ్వకుండా మాన్యువల్ గా లిస్ట్ అవుట్ చేసి అక్కడ ఉండే పేదలకు విపరీతమైన బిల్లులు వసూలు చేయడం సరికాదని వెంటనే వాటిని జీరో కనెక్షన్ కింద అమలు చేయాలని, అదేవిధంగా కొత్త కనెక్షన్లకు తీసుకునే వారికి జీరో కనెక్షన్ గా అమలుపరిచి నోటిఫైడ్ స్లమ్ముల కింద తాగునీటి కనెక్షన్ ఇవ్వాలని కోరారు. డివిజన్లో ఉన్న పెద్ద చెరువులో కలుషిత నీరు కలవకుండా చెరువులోకి వర్షం నీరు వచ్చే విధంగా వర్షాకాలం వస్తున్న దృష్యా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. హయత్ నగర్ బొమ్మల గుడి ప్రాంతంలో ఉన్న ఇంకా కొన్ని వీధులలో తాగునీటి లైన్లు మరియు భూగర్భ డ్రైనేజీ లైన్లను సాంక్షన్ ఇవ్వాలని అపార్ట్మెంట్లకు పర్మిషన్లు ఇచ్చి టాక్సు చెల్లించుకొని వారికి సరైన కనీస



మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతున్నామని మండిపడ్డారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రజలు రోగాల బారిన పడకుండా మానవుల్లోని సిల్టు పూడికలను వెంటనే తీయించాలని, తీసిన వాటిని రోడ్లపై ఉంచకుండా అతి తొందరగా తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి బిజెపి కార్పొరేటర్లు, కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్లు, బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియా బిజెపి నాయకులు, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతమైన పాలనకు ప్రజా భాగస్వామ్యం అవసరం

### –సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ




సనత్ నగర్,మేజర్ న్యూస్: సమర్ధవంతమైన పాలనకు ప్రజా భాగస్వామ్యం కూడా అవసరమని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.సనత్ నగర్ డివిజనులోని అల్లావుద్దీన్ కోఠిలో ఆమె శనివారం పర్యటించారు.పర్యటనలో భాగంగా నివాసితులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు.త్రాగునీరు, విద్యుత్ సరఫరా, రహదారులు,పారిశుద్ధ్యం వంటివి పరిశీలించారు.స్థానికంగా నెలకొన్న సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం నివాసితులతో మాట్లాడుతూ ప్రభుత్వం అంటే ప్రజలు ఎన్నుకున్న వ్యవస్థ అన్నారు. వారి పక్షాన పని చేసేటప్పుడు ప్రజల సహకారం ప్రభుత్వానికి తప్పనిసరని పేర్కొన్నారు.తద్వారా మౌలిక వసతులను మెరుగుపరచడమే కాకుండా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు వీలు కలుగుతుందని వివరించారు.తన పర్యటనలో భాగస్వాములైన నివాసితులను అభినందించారు.పరస్పర సహకారంతో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఆరోగ్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్,ఇంజనీరింగ్ ఏఈ జమీల్, శానిటేషన్ అధికారి అరవింద్, విద్యుత్ శాఖ ఏఈ శేఖర్,జలమండలి మేనేజర్ హిందుజా, కాంగ్రెస్ నాయకులు అజ్జు,ఎలీషా,ఇవాన్, మొహ్సిన్,అతిక్, సవిత,కమర్, అనిత,అబేదాబీ,మతిన్, హజీ,భూలక్ష్మి, షాహిద్,కనల్,రాహుల్, జహంగీర్,సనావుల్లా,గుప్తా తదితరులున్నారు

# వనస్థలిపురం ఎస్.హెచ్.ఓగా టి. మహేష్ బాధ్యతలు




వనస్థలిపురం,మేజర్ న్యూస్: వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ ఎస్.హెచ్.ఓగా టి. మహేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సిహెచ్. శ్రీనివాస్ బదిలీపై వెళ్లడంతో సిసిఎస్ ఆర్‌బి లో విధులు నిర్వహిస్తున్న మహేష్ వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. 2007 బ్యాచ్‌కు చెందిన మహేష్ 2018లో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. రాచకొండ పరిధిలోని చైతన్యపురి, చౌటుప్పల్, ఎల్బీనగర్ సిసిఎస్, సిసిఆర్‌బిలో ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. శనివారం వనస్థలిపురంలో ఎస్‌హెచ్‌ఓ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిబద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలతో మమేకమై నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్లానన్నారు.

## శాంతినికేతన్ ఫౌండేషన్‌లో జూన్ 5న మెగా రక్తదాన శిబిరం

### యువత పాల్గొని రక్తదానం చేయాలన్న చేపూరి శంకర్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. తలసేమియా రోగుల కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో శాంతినికేతన్ ఫౌండేషన్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో రక్తదాన శిబిరం జరుగుతుందన్నారు. యువకులు, ఆరోగ్య వంతులు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శాంతినికేతన్ ఫౌండేషన్ కార్యదర్శి ఎల్. బాలేశ్వర్, రాజు,యోగిత, హాస్టల్ వార్డెన్ సత్తార్ పాల్గొన్నారు.

# వర్షాకాలంలో జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వర్షాకాలంలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉంటూ, సమస్యల పరిష్కారా నికి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. శుక్రవారం సాయంత్రం సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశం జరిగింది. జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి పాల్గొన్న ఈ సమావేశం లో కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడారు. వర్షాకా లాన్ని దృష్టిలో ఉంచుకుని మాన్ సూన్ చర్య లు చేపట్టాలని కోరారు. అదే విధంగా వర్షం నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, దీని కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. త్వరలో మొదలు పెట్టనున్న వన మహోత్సవంలో ఔషదీ, పూల మొక్కలు పంచాలని, పార్కు లను అభివృద్ధి చేయాలని సూచించారు. డివిజన్ లలో పలు సమస్యల పరిష్కారానికి గత రెండు ఫేస్ లలో ఇచ్చిన నిధులకు కార్పొరేటర్ శ్రవణ్, జోనల్ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారుల పని తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# ధ్యానాంజనేయ ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

## : టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :పురాతన చరిత్ర కలిగిన కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి ధర్మకర్తలు ప్రత్యేక కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నూతన ధర్మకర్తలకు సూచించారు. శనివారం రోజు కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ ఆలయంలో నూతనంగా నియమితులైన ఆలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారానికి మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ... ఆలయ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, భక్తుల కు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత ధర్మకర్తలపై ఉందని అన్నారు. రోజురోజుకు వేలాది మంది భక్తుల రాకతో ఆలయం కిటకిటలాడుతుందని, అలాంటి ఆలయానికి ధర్మకర్తలుగా భక్తులకు ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఆలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందించడంతోపాటు, మంత్రి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లక్షలాది మంది భక్తులు వచ్చే ధ్యానాంజనేయ ఆలయానికి ధర్మకర్తలుగా నియమకం కావడం హర్షనీయమని ప్రతి ఒక్కరిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, పూల నాగరాజు,నారాయణ దుర్గా రెడ్డి, దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, జనంపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి, అనుముల రవీందర్ రెడ్డి,కంచర్ల కవిత, ఓరుగంటి నరేష్, కొంద్ర సంతోష్ కుమార్, బండి గారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో రోడ్డు రవాణా సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, గట్టి అన్నారు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మెగావత్ గణేష్ నాయక్ జైపాల్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, రామారావు, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ,టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజ్జి భాస్కర్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి,చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి మాజీ డైరెక్టర్ దేరంగుల కృష్ణ, గణేష్ రెడ్డి గోపాల్ ముదిరాజ్ రామకృష్ణారెడ్డి, భగవత్ జి, తిలక్ రాజ్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# మిస్ తెలుగు యూఎస్ఏ పోటీలో మెరిసిన గీతం పూర్వ విద్యార్థిని,

**మిస్ తెలుగు యూఎస్ఏ రన్నరప్ కిరీటం, పీపుల్స్ ఛాయిస్ అవార్డులు కైవసం,**



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని చూర్ణికా ప్రియ కొత్తపల్లి మిస్ తెలుగు యూఎస్ఏ 2025 పోటీలో రెండు ప్రతిష్ఠాత్మక టైటిళ్లను సాధించినట్లు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరంలో జన్మించిన చూర్ణిక, ప్రస్తుతం అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడా విశ్వ విద్యాలయం లో ఎంఎస్ చదువుతున్నారని, గీతంలో బీటెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్–2024) పట్టభద్రురాలని తెలిపారు. మిస్ తెలుగు యూఎస్ఏ 2025 పోటీలో ఆమె మొదటి రన్నరప్ కిరీటాన్ని గెలుచుకోవడమే గాక, దాదావు 7,200 పైగా ప్రజా ఓట్లను సంపాదించి, సమీప పోటీదారు కంటే 1,300 మెజారిటీతో పీపుల్స్ ఛాయిస్ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో తనకు మద్దతు ఇచ్చిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా చూర్ణిక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విజయం తనొక్కరిదే కాదని, ఇది తనను నమ్మిన, తనకు ఓటు



వేసిన, ప్రతి అడుగులో తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ చెందుతుందన్నారు. వారి మద్దతు పెద్ద కలలు కనడానికి బలాన్నిచ్చిందని అభిప్రాయపడ్డారు. సాంకేతిక విద్యతో పాటు 14 ఏళ్లగా భరత నాట్య కళాకారిణిగా ఆమె శాస్త్రీయంగా శిక్షణ పొందుతోందని, ఈ కళాత్మక ప్రయాణం ఆమెకు క్రమశిక్షణ, సృజనాత్మకత, స్థితిస్థాప




కతను ఇచ్చిందన్నారు. బలమైన విద్యా పునాది, కళల పట్ల లోతైన నిబద్ధత, అంతర్జాతీయ వేదికలపై పెరుగుతున్న గుర్తింపుతో, చూర్ణిక, గీతం యొక్క స్ఫూర్తిని ఉదాహరణగా చూపిస్తోందని తెలిపారు. శ్రేష్ఠత, ఆశయం, సమాజ సేవ, శాశ్వత ప్రభావాన్ని చూపాలనే సంకల్పంతో, ఆమె కొత్త మార్గాలను అన్వేషిస్తూ, ప్రపంచ సంబంధాలను నిర్మిస్తూ, స్ఫూర్తిని కొనసాగిస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వసంత్ రావు పాటిల్‌కి ఘనమైన అభినందన

**ఉద్యోగ విరమణ సన్మాన సభ,**

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మూడున్నర దశాబ్దాలపాటు నిబద్ధతతో సేవలందించిన డి.వసంత్ రావు పాటిల్ ను తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఘనంగ సత్కరించింది. 36 సంవత్సరాలుగా ప్రభుత్వ రంగంలో అనేక బాధ్యతలు నిర్వర్తించి, విశేష సేవల అనంతరం ఉద్యోగ విరమణ సందర్భంగా,శనివారం హైదరాబాద్ కోటి లోని ఐఎంఏ భవన్ లో ఆయనకు ఘనమైన ఉద్యోగ విరమణ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి ప్రముఖులు, ఉద్యోగ సంఘాల నేతలు,అధికారి ఉద్యోగులు,స్నేహితులు ,సహచరులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.తొలుత వసంత్ రావు సేవా ప్రస్థానాన్ని ఆవిష్కరించిన వీడియో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ శిక్షణ కేంద్రం (స్త్రీ), డా. పద్మావతి ,డా. రాజశేఖర్, ప్రిన్సిపాల్, మేల్ ట్రైనింగ్ సెంటర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎలూరు శ్రీనన్న ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ మల్లేశం, గండూరి వెంకట్ హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా టి.జి.ఓ. మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాస్, కార్యదర్శి సునీల్ రాజ్, తెలంగాణ హెల్త్ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు ప్రసాద్, గజనరల్ సెక్రటరీ కిరణ్




రెడ్డి, ట్రెజర్ జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు వసంత్ రావు సేవలను ప్రశంసించారు. పబ్లిక్ హెల్త్ ఎడ్యుకేషన్ రంగంలో ఆయన వేసిన బలమైన పునాది,సమర్థవంతమైన బాధ్యత నిర్వర్తన, ఉద్యోగుల సమన్వయం, మానవీయత,పని తీరు గురించి హృదయంగా మాట్లాడారు.వక్తలు మాట్లాడుతూ, నిజమైన ప్రజాహిత నిపుణుడు,నిబద్ధత ప్రతి ఉద్యోగికి మార్గదర్శి,నిష్కల్మష సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. వసంత్ రావుకు ఘన సత్కారం చేశారు. శాలువా, స్మృతి చిహ్నం,పుష్పగుచ్ఛాలు అందించి ఆయన సేవలను కృతజ్ఞతగా గుర్తించారు.ఆయన కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా గుర్తించి అభినందనలు తెలిపారు.సభను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ముఖ్య అతిథులు అభినందనలు తెలిపారు. వసంత్ రావు ఉద్యోగ జీవితం కొత్త తరం ప్రభుత్వ ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రతీ ఒక్కరూ అభిప్రాయపడ్డారు.

# డయల్–112 మాయాజాలం: హైదరాబాద్‌లో 45 జీవితాలు కాపాడిన సంచలన విజయం!




హైదరాబాద్, మే 31, 2025: తెలంగాణ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ () – డయల్–112, బంజారా హిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి కేవలం ఆరు నెలల వ్యవధిలోనే 45 కేసులను పరిష్కరించి, ప్రజల జీవితాలను కాపాడడంలో సంచలన విజయం సాధించింది. 2024 డిసెంబర్ 5 నుండి ప్రారంభమైన ఈ వ్యవస్థ, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఆపన్నహస్తం అందిస్తూ, హైదరాబాద్లో భద్రతా వలయాన్ని బలోపేతం చేసింది.డయల్–112 అనేది భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ ఎమర్జెన్సీ సేవ, ఇది ఒకే నంబర్ ద్వారా అన్ని రకాల అత్యవసర సేవలను అందిస్తుంది. కేవలం ఒక కాల్తో పోలీసు (100), అగ్నిమాపక (101), వైద్య (108), మహిళా రక్షణ (181), చిన్నారుల రక్షణ (1098), విపత్తు నిర్వహణ (1077) సేవలను అందుకోవచ్చు. , ఇమెయిల్, పానిక్ బటన్ లేదా వెబ్ పోర్టల్ ద్వారా కూడా సహాయం పొందే సౌలభ్యం ఉంది. ముఖ్యంగా మహిళలు, పిల్లలు మరియు విపత్తు సమయాల్లో వేగవంతమైన స్పందన కోసం కంప్యూటర్ ఆధారిత డిస్పాచ్ టెక్నాలజీని ఈ వ్యవస్థ ఉపయోగిస్తోంది.ఈ వ్యవస్థ ప్రారంభమైనప్పటి నుండి 31 ఆత్మహత్య ప్రయత్నాలను నిరోధించడం, 5 మిస్సింగ్ చిన్నారులను కనుగొనడం, 3 వివాహ దుర్ఘటనలను అడ్డుకోవడం, 1 హత్యా ప్రయత్నం, 1 బలవంతపు వివాహం, 2 చిన్నారుల కిడ్నాప్ కేసులు, 1 రేప్ ప్రయత్నం, 1 రోడ్డు ప్రమాదం వంటి సంఘటనలను విజయవంతంగా పరిష్కరించింది. ప్రతి సందర్భంలోనూ డయల్–112 మొదటి స్పందనగా వ్యవహరించి, సంబంధిత పోలీసు స్టేషన్లను అప్రమత్తం చేసింది. అత్యవసర నియంత్రణ గదులు, పోలీస్ పెట్రోల్ వాహనాలతో సమన్వయం చేస్తూ, కేసు పరిష్కారం వరకు నిరంతరం పర్యవేక్షించింది.ఈ విజయం వెనుక డయల్–112 అధికారులు, స్థానిక పోలీసులు మరియు సిబ్బంది యొక్క అవిశ్రాంత కృషి ఉంది. ప్రతి కాల్ను అత్యవసరంగా పరిగణించి, ప్రతి జీవితాన్ని కాపాడటమే మా లక్ష్యం. డయల్–112 ద్వారా హైదరాబాద్లో భద్రతా వ్యవస్థలు మరింత బలపడ్డాయి, అని డైరెక్టర్ తెలిపారు. అత్యవసర సమయాల్లో డయల్–112ను సంకోచించకుండా సంప్రదించాలని పౌరులను కోరారు.

# వేములవాడ కోడెదూడల మరణం..హిందువుల మనోభావాలకు తీరని గాయం..!



సోమాజిగూడ/మేజర్ న్యూస్:త
ెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజన్న దేవాలయంలో గోవులకు మరణ శాసనం రచిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సామర్థ్యానికి మించి ఇరుకైన స్థలంలో వందలాది కోడెదూడలను కుక్కడంతో, తొక్కిసలాటకు గురై కోడెదూడలో చనిపోతున్న విషయం బాధాకరం ఆలనా పాలన కరువైన కారణంగా కోడె దూడల మృత్యు ఘోష కొనసాగుతోంది. రెగ్యులర్ డాక్టర్ లేకపోవడం, పార్ట్ టైం అసిస్టెంట్లు సరిగా పట్టించుకోకపోవడం కారణం గా.. నిరంతరం కోడెదూడలు చనిపోవడం అత్యంత హేయమని తెలంగాణ రాష్ట్ర విశ్వ హిందూ పరిషత్ ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్ర కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో రాజరాజేశ్వర దేవుడికి కోడెదూడలను సమర్పిస్తున్న భక్తుల మనోభావాలను గాయపరిచేలా వ్యవహరించడం దుర్మార్గమని. అవి కేవలం కోడెదలు మాత్రమే కాదనీ హిందువుల విశ్వాసాలకు ప్రతీక అనే విషయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తు చేసుకోవాలనీ బాలస్వామి అన్నారు.

రాజన్న ఆలయానికి కోట్లాది రూపాయల ఆదాయం ఉన్నప్పటికీ, గోశాల నిర్వహణ అత్యంత పేలవంగా ఉండటం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం అని విశ్వహిందూ పరిషత్ ఆరోపిస్తోంది. నిన్న ఒక్కరోజే దాదావు 12 కోడె దూడలు చనిపోవడం చాలా విషాదకరం. ప్రతిరోజు రెండు, నాలుగు, మూడు.. ఈ విధంగా కోడె దూడలు చనిపోతుంటే, గుట్టుచప్పుడు కాకుండా వాటిని పూడ్చివేసి చేతులు దులుపుకోవడం అధికారుల వంతు అయింది. కానీ కోడెదూడలకు చికిత్స చేసి, వైద్యం అందించాల్సిన విషయంపై దృష్టి ఎవరు సారించకపోవడం బాధాకరమని, దానికి గల బాధ్యులను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుందన్నారు.విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ప్రాణాలకు తెగించి గోవులను కాపాడుతుంటే.. ఇక్కడ ఉన్నటువంటి అధికారులు అత్యంత నిర్లక్ష్యంగా కోడెదూడలను చేతులారా చంపడం హృదయం కలిసి వేసే చర్య అని మండిపడింది. దాదావు 100 ఎకరాల సువిశాల స్థలాన్ని ఏర్పాటు చేసి, గోశాల నిర్వహణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. హిందువుల మనోభావాలను గౌరవిస్తూ.. భక్తుల కోరిక మేరకు గోషాల నిర్వహించాలని డిమాండ్ చేస్తుంది. ఈ విషయంపై ఉన్నతాధికారులను కలిసి కోడే దూడల మరణాలకు కారకులను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు.